

నిమ్మరసం తాగించి.. దీక్షను విరమింపజేసిన జెఏసి నేతలు..

## డంపింగ్ యార్డు రద్దు చేసే వరకు..

# నా పోరాటం ఆగదు..

**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు ఉత్తర్వులను నిరసిస్తూ గత 17రోజులుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా మంగళవారం హుజూరాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, అఖిలపక్ష సంఘాల నేతలు, కుల సంఘాలు, మహిళా సంఘాలు భారీ ఎత్తున తరలిరాగా, డంపింగ్ యార్డు ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జెఏసి నేతలు పెద్ద సంఖ్యలో 24గంటల దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్ హైద్రాబాద్ నుండి వచ్చి సంఘీభావం తెలిపారు.

2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 09, ఏప్రిల్ 2026 | 16 పేజీలు


## అడిగితేనే అన్నం..?
# లేదంటే సున్నం..!

సర్కార్ బడిలో వింత ఆచారానికి తెరలేపిన టీచర్లు

తింటానని విద్యార్థి చెయ్యెత్తితేనే మధ్యహ్నా భోజనం

వారికే భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

మిగిత విద్యార్థులు పస్తులే .. మరిమడ్ల హైస్కూల్లో నిర్వాకం

2 లో

కలెక్టర్ గరిమ అగర్వాల్ స్పందించాలంటున్న స్థానికులు



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: అన్నం తింటానని చెయ్యెత్తి చెప్తేనే ఆరోజు విద్యార్థికి మధ్యాహ్నం భోజనం దొరుకుతుంది. లేదం టే ఆరోజు పాఠశాలలో పస్తులు ఉండే పరిస్థి తి దాపురిస్తుంది. " అడగందే అమ్మయినా అన్నం పెట్టదనే " అనే సామెతను అక్షరాల ఈ సర్కార్ బడిలోని ఉపాధ్యాయులు నిజం చేశారు.

## సమాజమే
# నా కుటుంబం..!



నా కుటుంబ సభ్యులను కలవాడికి వచ్చ కోరుట్లకు రావడం ఆనందంగా ఉంది

ప్రజల సమస్యల కోసం ఉద్యమిస్తా దుబ్బయ్య, అంజయ్య నా గురువులు

కోరుట్ల, ప్రభాతవార్త : సమాజమే తన కుటుంబమని ఏ ఒక్క కుటుంబ సభ్యునికి సమస్య వచ్చిన అండగా నిలుస్తానని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తిప్పిన తిరుపతి అలియాస్ దేవ్ జి అన్నారు. 43 సంవత్సరాల ఉద్యమం తర్వాత లొంగిపోయిన మొదటిసారిగా కోరుట్ల పట్టణానికి రావడంతో ప్రజలు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తిరుపతి తన సొంత ఇంటికి చేరుకోగానే కుటుంబ సభ్యులు హారతి ఇచ్చి ఇంటి లోనికి ఆహ్వానించారు.

2లో

2లో



## సింగరేణి టెండర్లలో భారీ అవినీతి

సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో కోట్ల కుంభకోణం జరిగిందని విమర్శ

మెడికల్ బోర్డు నిలిపివేతతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన

కొప్పుల ఈశ్వర్ ఆరోపణలు










# అడిగితేనే అన్నం..? లేదంటే సున్నం

### సర్కార్ బడిలో వింత ఆచారానికి తెరలేపిన టీచర్లు
### తింటానని విద్యార్థి చెయ్యెత్తితేనే మధ్యాహ్న భోజనం
### వారికే భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు
### మిగిత విద్యార్థులు పస్తులే
### మరిమడ్ల హైస్కూల్లో నిర్వాకం
### కలెక్టర్ గరిమ అగర్వాల్ స్పందించాలంటున్న స్థానికులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** అన్నం తింటానని చెయ్యెత్తి చెప్తేనే ఆరోజు విద్యార్థికి మధ్యాహ్నం భోజనం దొరుకుతుంది. లేదంటే ఆరోజు పాఠశాలలో పస్తులు ఉండే పరిస్థితి దాపురిస్తుంది. " అడగందే అమ్మయినా అన్నం పెట్టదనే " అనే సామెతను అక్షరాల ఈ సర్కార్ బడిలోని ఉపాధ్యాయులు నిజం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం తినే విద్యార్థులు పాఠశాలకు రాగానే ఉపాధ్యాయులకు చేయెత్తి తమ పేరును నమోదు చేసుకుంటేనే ఆరోజు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు లభిస్తుంది. లేదంటే పస్తులుండి ఇంటికి వచ్చాక భోజనం చేసే పరిస్థితి కోనరావుపేట మండలం మరిమడ్ల జడ్పి ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఒంటిపూట బడి జరుగుతున్నప్పటి నుండి, విద్యార్థులు సరిగ్గా పాఠశాలలో భోజనం చేయడం లేదని, చేసిన వంట అంత బయట వేసే పరిస్థితి నెలకొందని ఆలోచన చేసిన ఉపాధ్యాయులు ఒక వింత ఆచారానికి తెర లేపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు రాగానే భోజనం చేసేది, లేనిది రిజిస్టర్ లో పేరు నమోదు చేసుకునే విధంగా చెయ్యెత్తి నే పేరు నమోదు ఆవుతుంది. ఈ విధంగా చెయ్యెత్తి నా వారికే ఆ పూట భోజనం తయారు చేసేందుకు ఉపాధ్యాయులు ఏర్పాటు చేస్తారు. ఇలా పాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్నప్పటికీ పర్యవేక్షించాల్సి న అధికారులు జిల్లా సరిహద్దులో పాఠశాల ఉండగా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఉపాధ్యాయుల పనితీరు ఇష్టారాజ్యంగా తయారయింది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే 60 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో పదో తరగతి విద్యార్థులు 12 మంది ఉండగా మిగతా తరగతుల విద్యార్థులు 48 మంది ఉన్నారు. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది విద్యార్థులు మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. మిగతా 48 మంది విద్యార్థులకు వంట చేసే క్రమంలో మధ్యాహ్న భోజనం మిగులుతుందని, పేర్లు నమోదు చేసుకున్న వారికి భోజనం పెడతామని నిబంధన తీసుకు రావడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల కోసం చేసిన వంటకాలు పాడైపోతున్నాయని కుంటి షాకు చెబుతున్న ఉపాధ్యాయుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతుందని, ఉపాధ్యాయుల జీతాల నుండి కట్ చేసి భోజనాలు పెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ వింత ఆచారానికి తెరలేపిన ఉపాధ్యా యులను విలేకరులు వివరణ అడగగా పొంతన లేని సమాధానాలతో పాటు, విద్యార్థులు భోజనం చేయకపోవడంతో వంటకాలు అన్ని పాడైపోవడం వల్ల ఈ విధంగా చేయడం జరిగిందని సమర్థించుకునే సమాధానాలు చెప్పుకొచ్చారు. అయితే నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెడితే విద్యార్థులు ఎందుకు తినరనే ప్రశ్నకు వారి వద్ద సమాధానాలు లేకుండా పోయింది. అప్పటికే తయారుచేసిన అన్నం కాస్త మాడిపోయి ఉండడం గమనార్హం. ఇలా వంటలు చేస్తే విద్యార్థులు ఎలా భోజనం చేస్తారని నిలదీయగా,ఇంట్లో సైతం అప్పుడప్పుడు ఇలానే జరుగుతే మనం ఓర్చుకోమానే నిర్లక్ష్యం సమాధానాలు చెప్పారు. మండలానికి చివరిగా నిజామాబాద్ జిల్లా సరిహద్దు గ్రామంగా ఉండడంతోనే ఉన్నతాధికారులు ఈ పాఠశాలను పర్యవేక్షించక పోవడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని, వెంటనే జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ స్పందించి, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ఆలా చేయడం తప్పే శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు

మరిమడ్ల విద్యార్థులు భోజనం చేసేందుకు చెయ్యెత్తి పేర్లు నమోదు చేస్తేనే భోజనం పెట్టడం అనేది తప్పే జరిగిందని, మరో మారు ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటా. ఈసారికి వదిలిపెట్టండి.



# సింగరేణి టెండర్లలో భారీ అవినీతి

### సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో కోట్ల కుంభకోణం జరిగిందని విమర్శ
### మెడికల్ బోర్డు నిలిపివేతతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు
### ఎదుర్కొంటున్నారని ఆవేదన కొప్పుల ఈశ్వర్ ఆరోపణలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి టెండర్ల కేటాయింపుల్లో భారీ అవినీతి జరిగిందని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన పేరుతో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడ్డారని, కాంగ్రెస్ నాయకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానం ద్వారా మంత్రుల అనుచరులు, బంధువులకు ఓబీ కాంట్రాక్టులు కట్టబెట్టారని, కమీషన్ల కోసమే ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారని అన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ టెండర్ల విలువను అనవసరంగా పెంచారని, ఎక్స్‌ప్లోజివ్స్ సరఫరా టెండర్లలో అధిక ధరలు నిర్ణయించడం వల్ల కంపెనీకి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. అలాగే సోలార్ ప్లాంట్ల టెండర్లలో కూడా అధిక ధరలతో కేటాయింపులు జరిగాయని ఆరోపించారు. సింగరేణి టెండర్లన్నింటిని రద్దు చేసి సీబీఐ దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక మెడికల్ బోర్డు వ్యవస్థను నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న కార్మికుల పిల్లలు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, విజిలెన్స్, ఏసీబీ విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ ఫారంల నిర్మాణాలకు
# పత్తా లేని పర్మిషన్లు...!

### ప్రభుత్వ నిబంధనలను బేఖాతారు,
### ఇష్టానుసారంగా కోనసాగుతున్న నిర్మాణాలు
### ప్రభుత్వ, అటవీ, ఎస్సారెస్పీ భుముల అనుకోని నిర్మించిన పట్టించుకోని అధికారులు

**మల్లాపూర్, ప్రభాతవార్త 05:** మండల వ్యాప్తంగా గ్రామాల్లో పౌల్ట్రీ ఫారంల నిర్మాణాలు ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులు లేకుండ యదేచ్చగా నిర్మిస్తున్నారు కొన్ని గ్రామాల్లో ఐతే కనీసం సంబదిత భూముల పరిధిలోని గ్రామపంచాయతీలకు సంబంధం లేకుండ తాము ఆడిందే ఆట, పాడిందే పాటగా ప్రభుత్వ నిబందనలకు ఉల్లఘించి పౌల్ట్రీ యాజమానులు నిర్మాణాలు చేస్తున్నారు. మండలంలోని ఓ గ్రామంలో ఎస్సారెస్పీ, అటవీశాఖలకు సంబదించిన భూముల అనుకోని నిర్మాణాలు పూర్తి చేసిన ఆ నిర్మాణాలపై సంబదిత శాఖల అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. పౌల్ట్రీ ఫారంల నిర్మాణాల వల్ల చుట్టు పక్కన గల వ్యవసాయ భూములు గల రైతులకు తరచు ఇబ్బందులు తప్పడం లేదు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఏర్పాడిన అనంతరం మండలంలోని రేగుంట గ్రామంలో ఓ పౌల్ట్రీ ఫారం నిర్మించిన అదే స్థలంకు పక్కన మరో ఫారం నిర్మించారని, దీనికి అనుమతులు కావాలని గ్రామపంచాయతీకి యాజమాని దరఖాస్తు చేసుకుంటే ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ నిబందనలకు ఉల్లఘించి తాము అనుమతులు ఇవ్వబోమాని అధికారులు, పాలకవర్గ సభ్యులు గ్రామసభలో చెప్పినట్లు సమాచారం. ఇలాంటి వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. మల్లాపూర్ మండలములో నూతనంగా 36 కోళ్ల ఫారాలు ప్రారంభమయ్యాయి. ఇందులో రేగుంట చిట్టాపూర్ గ్రామాలలో ప్రభుత్వ భూమిని రెవెన్యూ భూమిని కబ్జా చేసి పనులు నడిపిస్తున్నారు. దీనిని ప్రభుత్వాధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు తెలుపుతున్నారు.దరఖాస్తు చేసుకున్నారు పర్మిషన్ ఇవ్వలేదు వినీత కార్యదర్శి రేగుంట రేగుంట గ్రామ పరిధిలో రెండు కోళ్ల ఫారాలు ప్రారంభించారు ఒకటి పూర్తయింది ఇంకొకటి ఇంకొకటి కడుతున్నారు రెండిటికి పర్మిషన్ లేవు త్వరలోనే వాటికి నోటీసులు ఇచ్చి రద్దు చేస్తాం. ఎస్సారెస్పీ భూమి కబ్జా చేసింది నిజమే.ఇలాంటి పర్మిషన్ లేకుండా కడితే ప్రభుత్వ తరపున కఠిన చర్యలు ఉంటాయన్నారు.



# డంపింగ్ యార్డు రద్దు చేసే వరకు..
# నా పోరాటం ఆగదు.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

### నిమ్మరసం తాగించి.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దీక్షను విరమింపజేసిన జెఎసి నేతలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు ఉత్తర్వులను నిరసిస్తూ గత 17రోజులుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా మంగళవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, అఖిలపక్ష సంఘాల నేతలు, కులసంఘాలు, మహిళా సంఘాలు భారీ ఎత్తున తరలిరాగా, డంపింగ్ యార్డు ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జెఎసి నేతలు పెద్ద సంఖ్యలో 24గంటల దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్ హైద్రాబాద్ నుండి వచ్చి సంఘీభావం తెలిపారు. మంగళవారం ఉదయం 10గంటల నుండి రాత్రి 11గంటల వరకు హుజురాబాద్ పరిసర ప్రాంతాల గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు, పురుషులు, ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా నిరాహారదీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. బుధవారం ఉదయం 10.00గంటల తర్వాత అశేశంగా తరలివచ్చిన ప్రజల సమక్షంలో జెఎసి కన్వీనర్ పల్కాల ఈశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, జెఎసి సంఘం నేతలు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి నిమ్మరసం తాగించి 24గంటల దీక్షను విరమింపజేసారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తన పోరాటం ఆగదని ఆయన తేల్చిచెప్పారు. నేను ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నేను ప్రశ్నిస్తున్నానే తప్ప.. వ్యక్తిగతంగా ఎవరిపై తనకు సొంత ఎజెండాలేదన్నారు. తన 24గంటల దీక్షకు అశేశంగా తరలివచ్చిన సబ్బండ వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతులెత్తి కృతజ్ఞత తెలిపారు. రెండు జిల్లాలలోని కార్పోరేషన్‌ల నుండి రోజుకు 800టన్నుల వ్యర్థపదార్థాలు హుజురాబాద్‌కు తీసుకువచ్చి విద్యుత్‌శక్తి తయారు చేస్తే.. వాతవరణ కాలుష్యం, భూగర్భ జలాల కాలుష్యంతో ప్రజలు, పశుపక్షాదులు, పంటభూములకు ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో హుజురాబాద్ ప్రజల ప్రాణాలను రక్షించేందుకు సమాలోచనలు చేసి, డంపింగ్ యార్డు ప్రతిపాదన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. జెఎసి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చి డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా ఐక్యపోరాటం నిర్వహించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో సహా రాజకీయాలకు అతీతంగా నేతలు కలిసిరావాలని హుజురాబాద్ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా కలిసికట్టుగా పోరాడుదామని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. డంపింగ్ యార్డుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని రద్దు చేయకపోతే లక్ష మంది ప్రజలతో భారీ ధర్నా నిర్వహిస్తామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. 10రోజులలో డంపింగ్ యార్డు తొలగించకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలోని 107 గ్రామాల ప్రజలు, రెండు మున్సిపాలిటీల ప్రజలు కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.

### నాపై కోపం ఉంటే.. అంబేద్కర్ చౌరస్తాలో నన్ను ఊరితీయండి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వారు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తునందుకు వారికి నేను కొరకరాని కొయ్యగా మారిపోయాయని, తనపై ప్రభుత్వానికి కోపం ఉంటే.. తాను తప్పు చేస్తే.. చట్టానికి లోబడి అంబేద్కర్ చౌరస్తా వద్ద నన్ను ఊరితీయండి అంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభుత్వానికి తేల్చిచెప్పారు. మా ప్రాణాలు పోతున్నాయి.. మమ్మల్ని కాపాడండి అంటూ ఈ ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తున్న డంపింగ్ యార్డు ఏర్పాటును తక్షణమే రద్దు చేసుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి భావోద్వేగంగా మాట్లాడారు. తాను ఈ ప్రాంతంలో ఉన్నంత వరకు డంపింగ్‌యార్డును రానివ్వనని, అవసరమైతే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చట్టానికి లోబడి పరాటం కొనసాగిస్తానని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. అఖిల పక్ష నాయకులు కలిసి వస్తే.. వారితో కలిసి తాను పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యసంఘాల నాయకులు పోలాడి రామారావు, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, వర్ధినేని రవీందర్‌రావు, కట్కూరి మల్లారెడ్డి, వేల్పుల రత్నం, హనుమంతుగౌడ్, పోల్సాని రామారావు, కొలిపాక శ్రీనివాస్, వెంకట్‌రావు, కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి, మారపల్లి సుశీల, శంతన్‌రెడ్డి, సందెల్ల వెంకన్న, గోపాల్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులతోపాటు వందలాది మంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హెచ్చరిక

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:*

నేరాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, వినియోగం అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం రైల్వే స్టేషన్‌లో పోలీసులు వి!!స్తత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పాల్గొని రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎసఐ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తనిఖీలను పర్యవేక్షి ంచారు. యువత, ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో స్థానిక పోలీసులు, నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయాణించే రైల్వే బోగీలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులు, ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్, ప్రభుత్వం నిషేధించిన ఉత్పత్తుల రవాణాను అరికట్టే క్రమంలో ఈరోజు రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఏసీపీ తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, గంజాయి పంటల సాగు చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే విక్రయదారులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి, వారిపై నిరంతర నిఘా ఉంచుతున్నట్లు వెల్లడించారు. మంచిర్యాల జిల్లాకు మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి రైల్వే మార్గం ద్వారా గంజాయి రవాణా జరిగే అవకాశం ఉన్నందున వి!!స్తతంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ఎస్.ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్.ఐ రమేష్, అంతర్గం ఎస్.ఐ వెంకట స్వామి, ఎస్టీపీసీ ఎస్.ఐ లచ్చన్న, సర్కిల్ పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం నియామకం..

### 30 మందితో నూతన మండల కమిటీ ఏర్పాటు..

*కమలాపూర్: ప్రభాతవార్త*

.కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని బుధవారం అధికారికంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు, సమచరణ ఏకాభిప్రాయం తర్వాత,పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన సంఘటనా సంరచనా పర్వం2025 ప్రక్రియలో భాగంగా, జిల్లా అధ్యక్షుడు, జిల్లా సంరచనా ప్రభారీల ఏకాభిప్రాయంతో ఈ కమిటీని రూపొందించారు. ఈ నూతన మండల కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా జెట్టి సారంగపాణి, తుర్పాటి భాస్కర్, ఉపాధ్యక్షులుగా పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, ఏనుగుల రత్నాకర్, గోలా తిరుపతి, మోడెం సునీత నియమితులయ్యారు. కోశాధికారిగా చానుమల్ల సంజయ్ కుమార్ సహా మొత్తం 30 మందితో ఈ కార్యవర్గం ఏర్పాటయ్యింది. అనుబంధ విభాగాలైన వివిధ మోర్చాల అధ్యక్షులను నియమించారు. యువ మోర్చా అధ్యక్షులుగా రావుల ఆకాష్, కిసాన్ మోర్చా, పెండ్యాల తిరుపతి రెడ్డి, మహిళా మోర్చా సన్నపు పద్మ, ఓబీసీ మోర్చా బుర్ర కరుణాకర్, మైనార్టీ మోర్చా ఎండి. రాజ్ మహ్మద్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా జెర్రిపోతుల రాజేందర్ లు ఎంపికయ్యారు. ఈ నియామకాలను పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ అధికారికంగా వెల్లడించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ విజయం అనంతరం, కమలాపూర్ మండలంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ నూతన బృందం సిద్ధమైంది. ఈ నియామకాలతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని నాయకులు పేర్కొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక..

*కమలాపూర్: ప్రభాతవార్త.*

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామ కల్లుగీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి గౌరవ అధ్యక్షులుగా పంజాల సారయ్య గౌడ్, గుడి చైర్మన్ గా కొండ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ గా దోనికేల బిక్షపతి గౌడ్, క్యాషియర్ గా గట్టు నారాయణ గౌడ్ ఎంపికయ్యారు. గుడి కమిటీ డైరెక్టర్లుగా పింజాల శంకర్ గౌడ్, మూల ఉపేందర్ గౌడ్, మాటూరి రాజు గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, చెరుకు తిరుపతి గౌడ్, దొమ్మటి నరేష్ గౌడ్ గారిని గౌడ కులస్తులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తామని, గుడి కమిటీ సభ్యులు గుడి వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలని కోశారు. గుడి కమిటీకి నూతనంగా ఎంపికైన వారికి గౌడ కులస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, గుడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఇంటిపన్నులో 5 శాతం రిబేట్ ను సద్వినియోగం చేసుకోవాలి.....

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ వార్డులలో ఇంటి పన్ను వసూళ్లలో పాల్గొని ప్రజలకు ఇంటి పన్ను వసూళ్లలో 5 శాతం రిబేట్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మృతి చెందిన రంజిత్ కుటుంబానికి ఆటో డ్రైవర్ల చేయూత...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికిచెందిన నేరెళ్ళ రంజీత్ ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా ఉన్నామంటు కొత్తపల్లి ఆటోయూనియన్ ప్రెసిడెంట్ పసరగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మడిపల్లి, కొత్తపల్లి, శ్రీరాములపల్లి, కనగర్తి, గుండేడు ఆటో డ్రైవర్లు మృతిచెందినేరెళ్ళ రంజీత్ కుటుంబానికి అండగా నిలిచి కుమారుడు అభి, బార్య అనిత పేరుమీద రూ 20000 పోస్టుఆపీసులో పిక్స్ డు డిపాజిట్ చేయించి బాండును కుటుంబ సభ్యులకి అందజేసి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ల్యాదల్ల మల్లేష్ దరుగుల కుమార్సురేష్ శ్రీహరి శ్రీదర్ శ్రావన్ రాము బద్రి అనిల్ శ్రీనాద్ రాజు అభీబ్ తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన అభివృద్ధికి సహకరించండి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

గత కొన్ని రోజులుగా శాతవాహన విశ్వవిద్యాలయంపై వస్తున్న అసత్యాలను ఖండిస్తున్నామనీ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీరెగ్యులర్ టీచర్స్ ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు..ప్రస్తుతం విశ్వవిద్యాలయ పరిధిలో అన్ని కార్యక్రమాలు సజావుగా, పారదర్శకంగా కొనసాగుతున్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణం ప్రశాంతంగా ఉందని స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో కొంతమంది బయటి వ్యక్తులు కొన్ని అంశాలను ప్రస్తావిస్తూ అనవసరమైన అపోహలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారనిపేర్కొన్నారు. విశ్వవిద్యాలయ శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారాలు నిర్వహించడం బాధాకరమని తెలిపారు. అయితే ఈ చర్యలకు విశ్వవిద్యాలయం అంతర్గత పరిస్థితులతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ పరస్పర సహకారంతో విద్యా కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల వారు విశ్వవిద్యాలయం ప్రతిష్టను కాపాడే విధంగా సహకరించాలని కోరుతున్నామనీ ఆ ప్రకటనలో వెల్లడించారు...

# నేరాలు-దారుణాలు

## గొర్రెలు,కోళ్ల దొంగతనాలకు పాల్పడిన నలుగురు అరెస్ట్...

*సుల్తానాబాద్, ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాల్లో గొర్రెలు, కోళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు యువకులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై



చంద్రకుమార్ తెలిపారు. కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు జల్సాలకు అలవాటు పడి గత వారం రోజులుగా సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఇందులో భాగంగా మార్చి 31 రాత్రి సుద్దాల గ్రామానికి చెందిన ఒజ్జె రాములకు చెందిన ఐదు గొర్రెలను అపహరించారు. అలాగే ఏప్రిల్ 6 రాత్రి చిన్న బొంకూర్ గ్రామంలో కల్వల లక్ష్మారెడ్డి, మరికొంతమంది రైతుల వద్ద నుంచి సుమారు 20 కోళ్లను దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సిరిపురం రాకేష్, నూనె అభిలాష్, గరిగంటి రాజకుమార్‌తో పాటు ఒక మైనర్ బాలుడిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఎర్టిగా వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## డి86 కెనాల్‌లో పడి ఆటోడ్రైవర్ మృతి

*ఓదెల, ప్రభాతవార్త:*



ఎస్సారెస్పీ డి86 కెనాల్‌లో పడి బండారి రామరాజు 58, గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు పూసాల గ్రామ శివారులో బహిర్భూమికకు వెళ్లిన సమయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో జారి పడినట్లు సమాచారం. మృతదేహం కనగర్తి-ఓదెల మధ్య మడక కెనాల్ తూము వద్ద లభించింది పోలీసులకు సమాచారం తెలియడంతో ఎఎస్ఐ కిషన్ పోలీసులు అలాగే స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ గ్రామ కార్యదర్శి వెంకటలక్ష్మణ్, చొప్పరి రాజయ్య గోపతి ప్రవీణ్ సిబ్బంది చేరుకొని మృతదేహాన్ని బయటికి తీశారు పోలీసులు పంచనామా చేసి సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. భార్య సరోజన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు

## పత్తి క్వింటాల్ కు గరిష్ట ధర రూ.7,900...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడి పత్తి 5 వాహనాలలో 45 క్వింటాళ్లు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ7,900, మోడల్ ధర రూ7,300, కనిష్ట ధర రూ6,500 పలికిందని మార్కెట్ సెక్రెటరీ ఎన్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు.



# కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్‌కు పనులు ముమ్మరం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం



కథలాపూర్ ప్రభాతవార్త

కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్‌కు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన విప్, పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు. కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల రైతులకు సాగు. త్రాగునీటి అవసరాలను తీర్చే కీలక ప్రాజెక్ట్ అయిన కలికోట సూరమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. పనుల అమలు పర్యవేక్షణకు ప్రతి 11 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాంతీయ రైతులకు భారీగా లాభం చేకూరనుంది. ఇప్పటికే ప్రాజెక్ట్‌కు సంబంధించిన కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తయిందని, త్వరలోనే కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అనంతరం కథలాపూర్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి. పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్. నాయకులు వెలిచాలా సత్యనారాయణ. ధనుంజయ్ జవ్వాజి రవి. వేగ్యారపు శ్రీహరి. నరేష్ చారి. పులి హరి ప్రసాద్. అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

---

# కోరుట్ల వార్త

## గడి పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

### బడిబాట కరపత్రం ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి కె రాము

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్లలోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ ఎస్ పి క్యాంప్, గడి కల్లూరు రోడ్, కోరుట్లలో ఉత్సాహభరితమైన పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు గడి పాఠశాల ప్రగతిలో ముఖ్యమైన స్థానముందని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, దుస్తులు వంటి అంశాలను కొనియాడారు. రాబోయే విద్య సంవత్సరంలో కొత్త మెనూకు ప్రకారం భోజనం రుచికరంగా ఉండేందుకు చర్యలు ఉంటాయని అన్నారు. బడి బాట కార్యక్రమంలో కొత్త విద్యార్థులను ఎక్కువగా నమోదు చేయాలని కోరారు. రాబోయే విద్య సంవత్సరం కొరకు బడి బాట కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నునావత్ రాజు, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కమిషనర్ జి. రవీందర్, మండల విద్యాధికారి జి. నరేశం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి. మంగ, వి. గంగాధర్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు, సునీత రాజశేఖర్ కౌన్సిలర్, వక్త గుంటుకుల రమేష్, జి గంగాధర్ నాయక్ రేలా రే రేలా సింగర్, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణచందర్, ధనలక్ష్మి ్మ, సుమలత, సరస్వతి, భవాని సహా విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

---

## భార్యను ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్తకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

### రూ.2వేల జరిమానా

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యను వేధింపులకు గురిచేసి ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్తకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మెట్పల్లి డి. నాగేశ్వరరావు కీలక తీర్పును వెలువరించారు. వివరాలలోకి వెళితే..మెట్పల్లి గ్రామానికి చెందిన డొక్క దాదయ్య కుమార్తె లక్ష్మి ్మని కోరుట్ల పట్టణంలోని చింతలవాడకు చెందిన గంధం స్వామితో వివాహం జరిపించారు. గంధం స్వామి మద్యానికి బానిసై ప్రతిరోజూ మద్యం సేవించి భార్యను వేధిస్తూ, శారీరకంగా హింసించేవాడు. 2015 జూలై 21న కూలి డబ్బుల విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. కూలి డబ్బులు రూ.600 ఇవ్వాలని లక్ష్మి ్మ అడగగా, భర్త స్వామి నిరాకరించాడు. దీంతో "డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతాను" అని లక్ష్మి ్మ చెప్పగా, భర్త లైటర్ ఇచ్చి "పోయి చచ్చిపో" అని ప్రేరేపించాడు. దీంతో మనస్తాపానికి గురైన లక్ష్మి ్మ లైటర్‌తో నిప్పంటించుకొని ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితుడు గంధం స్వామి (38 సంవత్సరాలు)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టులో విచారణ అనంతరం నిందితుడు గంధం స్వామి దోషిగా తేలడంతో గౌరవ న్యాయస్థానం 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించింది. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు పీపీ ఆనంద్, దర్యాప్తు అధికారి ఎస్సై జగదీష్, సిఎంఎస్ ఎస్సై శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ వినోద్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్ల గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు దేవాదాయ, ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఆర్. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 43వేల 443 ఆదాయంగా సమకూరింది. ఈ హుండీ లెక్కింపులో ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, అర్చకులు శ్రీకాంత్, మాజీ కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్, రాజయ్య, హరీష్, లలిత సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు



## సురభి నవీన్ కు ఘన స్వాగతం పలికిన కోరుట్ల బిజెపి శ్రేణులు

కోరుట్ల, ప్రభాతవార్త :



బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కోరుట్ల పట్టణానికి మొదటిసారిగా వచ్చిన సురభి నవీన్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కోరుట్ల పట్టణంలోని వారి ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. కోరుట్ల బస్ స్టేషన్ ఔట్ గేట్ వద్ద కార్నర్ మీటింగ్ లో కార్యకర్తలనుద్దేశించి సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ బిజెపి అంటేనే కార్యకర్తల పార్టీ అని కార్యకర్తలు లేకుంటే ఏ నాయకుడు లేడు అని ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన మీ కుటుంబ సభ్యులుగా మీ తోడుంటానని నా చివరి శ్వాస వరకు కాషాయాన్ని విడిచేది లేదని ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎదురొడ్డి పోరాడుతానని తెలియజేశారు. తనపై నమ్మకంతో తనకి రెండవ సారి బాధ్యత ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అనంతరం వారి నివాసం వరకు బైక్ ర్యాలీగా బయలుదేరారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించినందుకు నవీన్ ను బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## డిఈవో కె రాము ను సన్మానించి మిఠాయి తినిపించిన ఆర్.యు.పి.పి, హిందీ ఫోరం జిల్లా శాఖలు

రాయికల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎల మోంట్ కార్మెల్ స్కూల్ లో ఈనెల1 నుండి జరుగుతున్న తెలుగు, హిందీ, గణిత సబ్జెక్టు ల పదవ తరగతి పరీక్షల మూల్యాంకనం ప్రశాంతంగా, పకడ్బందిగా బుధవారం ముగిసింది. ఈ సందర్బంగా జిల్లా విద్యాధికారి కె రాము గారి రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్ర ప్రసాద్, జిల్లా హిందీ ఫోరం అధ్యక్షులు కస్తూరి శ్రీధర్ లు ఆర్.యు.పి.పి, హిందీ ఫోరం ల పక్షాన ఘనంగా సన్మాంచి మిఠాయి తినిపించారు. రాష్ట్రం లో ఎ జిల్లాలో కూడా గత సంవత్సరం మూల్యాంకన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కేవలం మన జగిత్యాల జిల్లాలో నే డిఈవో గారు విడుదల చేసి జమచేయడం అభినందనీయని మిఠాయి తినిపించారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. స్పెషల్ అసిస్టెంట్ చాడ నీరజకు డీఈవో చేతుల మీదుగా పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం లో డిప్యూటి క్యాంప్ ఆఫీసర్ చంద్రకళ, ఎసిజిఈ నరేందర్, హిందీ ఎసివో అనిత, హిందీ సి ఈ లు వసంతరావు, వంగపల్లి సంపత్, రవీందర్, రమణాచారీ, మహమూద్, సయీద్ పాషా, జ్యోతిరాణి, నీరజ, బండి సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

## గ్రామ దేవత ఊరేగింపులో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని భక్తి వాతావరణం మధ్య నిర్వహించిన ఈ వేడుకల్లో జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భారీ ఊరేగింపులో ఆమె గ్రామస్థులు, మహిళలు నాయకులతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, వెల్దుర్తి గ్రామం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. మహిళలు మంగళహారతులు, బోనాలతో ఊరేగింపులో పాలుపంచుకోగా, డప్పు చప్పుళ్లతో గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.



# విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ప్ర్యభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, విద్యార్థుల గదులు, వంటశాల, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టిందని, విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన నీటి ప్రవాహం

## ఎండిపోతున్న పంటలు, అన్నదాతల ఆవేదన

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ రైతుల పాలిట ఎస్సారెస్పీ అధికారుల నిర్ణయం శరాఘాతంగా మారింది. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నీటి తూమును మూసివేయడం వల్ల వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంతో పచ్చని పొలాలు ఇప్పుడు ఎడారిని తలపిస్తున్నాయి. కళ్లముందే నీరు పారుతున్నా, చేతికందే దశలో ఉన్న పంటలను కాపాడుకోలేక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. గతంలో ఎస్సారెస్పీ కెనాల్ నిర్మించిన సమయంలోనే ఈ ప్రాంతంలోని పొలాలకు సాగునీరు అందించడానికి తూమును ఏర్పాటు చేశారు. ఈ తూము ద్వారా వచ్చే నీరు పాతాళ వాగు గుండా ప్రవహిస్తూ యశ్వంతరావు పేట వరకు ఉన్న భూములకు జీవం పోసేది. ఈ నీటిపైనే ఆధారపడి వందలాది మంది రైతులు ఏటా సాగు చేస్తున్నారు. అయితే, ఈ ఏడాది పంటలు పక్వానికి వచ్చే కీలక సమయంలో అధికారులు అకస్మాత్తుగా తూమును మూసివేశారు. దీనివల్ల నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయి, పంట భూములు బీడుగా మారుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను పరిశీలించకుండానే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారని స్థానిక రైతులు మండిపడుతున్నారు. ఇక్కడ కల్వర్టులు, నీటి మళ్లింపు వ్యవస్థ ఉన్నప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. "కెనాల్‌లో నీరు పుష్కలంగా ఉంది, కానీ మా పొలాలకు వచ్చే తూమును మాత్రం మూసేశారు. అధికారుల నిర్ణయం వల్ల మేము అప్పుల పాలు కావాలా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల తీరు రైతు సంక్షేమ నినాదానికే విరుద్ధంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరి పంట కోతకు వచ్చే దశలో ఉంది. ఈ సమయంలో నీరు అందకపోతే గింజ గట్టి పడక, దిగుబడి భారీగా తగ్గే అవకాశం ఉంది. ఎరువులు, విత్తనాలు, దుక్కి దున్నడం వంటి పనుల కోసం వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు పంట చేతికి రాకపోతే ఆ అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు. అధికారుల నిర్ణయం తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని రోడ్డున పడేసేలా ఉందని కన్నీరు పెడుతున్నారు. ఈ తూము మూసివేత ప్రభావం కేవలం సాగునీటి పైనే కాకుండా, ఆ ప్రాంత భూగర్భ జల మట్టం పైన కూడా పడే ప్రమాదం ఉంది. పాతాళ వాగు గుండా నీరు ప్రవహించడం వల్ల చుట్టుపక్కల ఉన్న బావులు, బోర్లలో జలకళ ఉండేది. ఇప్పుడు ప్రవాహం నిలిచిపోవడంతో వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి, తాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశం లేకపోలేదు తమ సమస్యపై సాగునీటి శాఖ అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మూసివేసిన తూమును తెరవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎండిపోతున్న పంటలను కాపాడటానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అధికారులు స్పందించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, రైతులు హెచ్చరించారు.



# మోతే గ్రామంలో 15 లక్షలతో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షల రూపాయలతో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన సిర్ర నర్మదా మోహన్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే, వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కానుకగా చీరను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,జగిత్యాల నియోజకవర్గ వ్యాప్తంగా పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇళ్లు మంజూరు కాగా, అదనంగా మరో 1200 ఇళ్లను కేటాయించడం జరిగిందని వివరించారు జగిత్యాల పట్టణంలో 4520 డబల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు.ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 5 కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులు మంజూరయ్యాయని,మోతే గ్రామానికి ఈ ప్రభుత్వ హయాంలో దాదాపు కోటి రూపాయల నిధులను కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వంతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,ఎంపీఓ వాసవి,ఏఎంసీ చైర్మన్ గడ్డం





నారాయణ రెడ్డి, సర్పంచ్ మహేష్,ఉప సర్పంచ్ చందు,సీనియర్ నాయకులు సురేందర్ రావు,కొలుగూరి దామోదర్ రావు,వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలకు మాజీ మంత్రి కేటీఆర్ రాక

### మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఫోన్ చేసిన మాజీ మంత్రి కేటీఆర్
### మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికొచ్చి కలవనున్న కేటీఆర్
### బిఆర్ఎస్ పార్టీలో చేరండి
### కలిసి పని చేద్దాం అన్న మాజీ మంత్రి కేటీఆర్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కే తారక రామారావు ఫోన్ చేసి గురువారం మీ ఇంటికి వస్తున్నానని తెలిపాడు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ జీవన్ రెడ్డి ఇంటికి గురువారం రానున్నారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోగా టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన సంజయ్ కుమార్ ఎమ్మెల్యే గెలుపొందారు. మూడు నెలల తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కాండవ కప్పుకున్నాడు, అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పనిచే స్తున్నానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొనడం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రతి లేకుండానే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడమేమిటని నేను వద్దన్నా ఎందుకు సంజయ్ కుమార్ ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశాడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట ను పక్కనపెట్టి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాను చెప్పడం తో జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చెందిన వారికి నామినేటెడ్ పదవులు కావాలని కాంగ్రెస్ అధిష్టానానికి నివేదించగా, అదే సమయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గానికి చెందిన వారికి నామినేటెడ్ పదవులు కావాలని కొందరు పేర్లు అధిష్టానానికి పంపించాడు, అధిష్టానం ఇద్దరి మధ్యన నామినేట్ పదవులు ఎవరికి ఇవ్వకుండా పెండింగ్లో పెట్టింది. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కౌన్సిలర్ టికెట్లు కావాలని అధిష్టానాన్ని కోరగా అధిష్టానం 35 జీవన్ రెడ్డికి 15 ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కౌన్సిలర్ టిక్కెట్లు ఇస్తామని తెలుపగా జీవన్ రెడ్డి వద్దని మొత్తం నాకే కావాలని కోరడంతో అధిష్టానం అంగీకరించలేదు. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. అధిష్టానం చేయకు మార్కు టికెట్లు అప్పగించడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇండిపెండెంట్గా కాంగ్రెస్ కౌన్సిలర్ గా ఓడిపోయిన వారిని కౌన్సిలర్లను పోటీలో పెట్టారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇండిపెండెంట్గా పెట్టిన వారు పదిమంది గెలువగా కాంగ్రెస్ పార్టీ నుండి ఏడు వరకు గెలుపొందారు మొత్తం 17 మంది జీవన్ రెడ్డి సంబంధించిన కౌన్సిలర్లు గెలుపొందారు. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి చైర్మన్ నేను చెప్పిన అతనికి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వాణి శ్రీనివాస్ కు జగిత్యాల మున్సిపల్ చైర్మన్గా అవకాశం కల్పించారు దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి నేను కాంగ్రెస్ పార్టీలో ఉండాల వద్ద నాకే తెలియడం లేదని చైర్మన్ స్థానం నేను చెప్పిన వ్యక్తికి ఇవ్వకపోవడమేమిటని కాంగ్రెస్ అధిష్టానం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు అప్పటినుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కొద్దిగా దూరంగా ఉండడంతో నెల రోజులు కావాల్సిన అధిష్టానం నుండి ఎలాంటి బుజ్జగింపులు సంప్రదింపులు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలుపగా మంత్రులు శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయొద్దని జీవన్ రెడ్డి నీ కోరగా కాంగ్రెస్ పార్టీలో నాకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని తప్పనిసరిగా రాజీనామా చేస్తున్నానని కరకండిగా తెలిపాడు. మార్చి నెలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో ఓ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే. కాగా రాజమండ్రి జీవన్ రెడ్డి నియోజకవర్గంలో కొద్దిరోజులు పర్యటిస్తానని తెలిపాడు. టిఆర్ఎస్ పార్టీ నుండి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఫోన్ చేసి కలిసి పనిచేద్దామని మా పార్టీలోకి రావాలని గురువారం జగిత్యాలకు వస్తున్నానని ఇంటి వద్ద ఉండాలని తెలిపాడు దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటి వద్ద ఉంటానని కేటీఆర్ కు తెలుపగా గురువారం మాజీ మంత్రి కేటీఆర్ జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి పలు విషయాలు చర్చించి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని కోరనున్నారు

# ఘనంగా జరిగిన నలంద డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు..

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**

నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న బీఎస్సీ, బీకాం, బి బి ఏ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు స్థానిక శిరీ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి నలంద డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత సర్పంచులు అయిన నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణ, మేడిపల్లి మండలం గోవిందారం సర్పంచ్ ఉమా రాణిలు హాజరయ్యారు. తమ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో రాజకీయాల్లో ప్రవేశించి మొదటి ప్రయత్నంలోనే సర్పంచులుగా ఎన్నికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, వారి స్ఫూర్తితో కళాశాల విద్యార్థులు, యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజాన్ని తమ కొత్త ఆలోచనలతో ముందుకు తీసుకెళ్ళి రాష్ట్రం అభివృద్ధి కి తోడ్పాడాలని కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులుగా ఎన్నికైన తమ పూర్వ విద్యార్థులైన వంశీకృష్ణ, ఉమారాణిలను కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయిన తమ మరో పూర్వ విద్యార్థి రాజారం గ్రామ సర్పంచి గుర్రం విజయ్ కుమార్ ను కూడా ఈ సందర్భంగా సభాముఖంగా అభినందించారు. అనంతరం విద్యార్థినులు, విద్యార్థులు చేసిన నృత్యాలు, స్కిట్లు ఆహుతులను అలరించాయి ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు హర్షనీయం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకంగా సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అలాగే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ బుధవారం విలేకరులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, ఏఎంసీ డైరెక్టర్లు మానాల లింగారెడ్డి, పూల్లూరు నవీన్, సంగు గంగాధర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుతుబొద్దిన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుపై ఐదు శాతం రాయితీని సద్వినియోగ చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మున్సి పాలిటీలలోని ప్రజలకు ఇంటి పన్నుపై ఐదు శాతం రాయితీని ప్రక టించిందని, మెట్ పల్లి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పట్టణం లోని 26 వార్డుల ప్రజలు ముందస్తు ఇంటి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలన్నారు. ఈ నెల 30 వరకు రాయితీ ఐదు శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# అంగన్వాడీ పిల్లల హాజరు శాతం పెంచాలి

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలని అంగన్వాడీ సూపర్ వైజర్ షమీమ్ సుల్తాన పేర్కొన్నారు. మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్ సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లకు మినీ సెక్టార్ రివ్యూ మీటింగ్ బుధవారం ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా పోషణ ట్రాకర్,ఎన్. హెచ్.టి.ఎస్ రెండు ఆప్ లలో రోజువారి కార్యక్రమాలను,నెలలో చేయవలసినటువంటి కార్యక్రమాలను పొందుపరచడంపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా అంగన్వాడికి వచ్చే పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని టీచర్లకు సూచించడం జరిగింది.అదేవిధంగా రెండు ఆప్లలో టేక్ హోమ్ రేషన్ డిస్ట్రిబ్యూషన్,ఫేస్ క్యాప్చర్లు,మెడికల్ అసెస్మెంట్లు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సమావేశం ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ హేమలత, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షి త మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ , వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీలు, పాలిచ్చే తల్లులు , చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం , అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి , సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు



చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు . గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని ,పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతమైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా రెడ్డి, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్ర ఏర్పాటు కోసం స్థల పరిశీలన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని రేపాక గ్రామ శివారులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం బుధవారం స్థల పరిశీలన చేశారు.సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలోరైతు వేదిక లో గ్రామ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం స్థలాన్ని పరిశీలించారు.డి 6 కెనాల్ కు ఇరువైపులా కూడా స్థలాన్ని పరిశీలించారు.కొనుగోళ్లు సజావుగా సాగేలా నూతనంగా 16 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు తోట గుణవర్ధన్ అధ్యక్షులు గా



ఎన్నుకున్నారు.కొనుగోళ్లలో ఎలాంటి సమస్య ఉన్న కమిటీకి విన్నవించాలని తీర్మానం చేశారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి బుధవారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి గారు మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది ని కలిసిన ఆలయ కమిటీ...

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్ ల ఆధ్వర్యంలో పంతులు రాధా కృష్ణ శర్మ,ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన ఓంకారేశ్వరా ఆలయానికి సంబంధించిన వివరాలు ప్రభుత్వ విప్ కు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్,వార్డు సభ్యులు ఒడ్డెపెల్లి రమ,మందాటి శారద,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## 33/11 కేవీ కొత్త సబ్ స్టేషన్ కు స్థల పరిశీలన



**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త**

..తంగళ్ళపల్లి మండలం రామనపల్లె గ్రామంలో 33/11 కేవీ కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బిక్షపతి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు,సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన సదుపాయాలు,విద్యుత్ లైన్ల కనెక్టివిటీ అంశాలను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో కొత్త సబ్ స్టేషన్ నిర్మాణం అవసరమనిపేర్కొన్నారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా రామన్నపల్లితోపాటు బద్దెనపల్లి,బస్వాపూర్, అంక ుసాపూర్,రామోజీపేట పరిసర గ్రామాలకు నాణ్యమైన,మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తామని అన్నారు. ఈ ఉపకేంద్రం వలన ప్రస్తుతం ఉన్న నేరెళ్ల,లక్ష్మీ పూర్,తంగళ్ళపల్లి ఉపకేంద్రాలకు భారం తగ్గుతుందని అన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ను ప్రణాళికాబద్ధంగా నిర్మించనున్నట్లు, అవసరమైన అన్ని సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ అంజయ్య,ఏడిఈ గోపీనాథ్,ఏఈ మధుకర్,గ్రామ సర్పంచ్ ఆత్మకూరి జ్యోతి అనిల్,ఉప సర్పంచ్ ఘనపురం శ్రీనివాస్, నాయకులు ఆత్మకూరి రంగయ్య,గ్రామ రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ విప్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో అనారోగ్య కారణాలతో చనిపోయిన కుటుంబాలని మాజీ విప్ ఆరెపల్లి మోహన్ బుధవారం పరామర్శించారు. ఇల్లంతకుంటకు చెందిన మాజీ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొడుగు లక్ష్మీ నర్సయ్య కొద్దీ రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య,ఎం ఆర్ పి ఎస్ నాయకులు గుండేటి రాజు,మైనార్టీ మండల అధ్యక్షులు జమాల్,యెల్లోజీ,ఆనంద్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట మండలంలోని జంగారెడ్డిపల్లి శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరీ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన పెండ్లి వేడుకలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.రహీంఖాన్ పేటకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బీమారి చంద్రయ్య మేనకోడలు అఖిలనవీన్ కుమార్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, రమేష్,శంకర్ తదితరులు ఉన్నారు.

## గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఫుడ్ కమీషన్ సభ్యులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు వొరుగంటి ఆనంద్, భారతి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.హైద్రాబాద్ లోని రాజభవన్ లో కలిసి పుష్ప గుచ్చం అందించారు.తెలంగాణ రాష్ట్రంలోఆహార భద్రత చట్టం 2013 అమలు అవుతున్న తీరును వివరించినట్లు తెలిపారు.రాష్ట్ర గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు

## గోవును జాతీయ ప్రాణి హోదాగా గుర్తించాలి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

స్వామి హేమంత్ దాస్గోమాతను జాతిమాత,జాతీయ దేవత,జాతీయ ఆరాధన,జాతీయ వారసత్వంగా గుర్తించి గౌరవించాలని గోసంరక్షణ ప్రచారక్ స్వామి హేమంత్ దాస్ కోరారు.నందిబాబా నీలమణి వృషభ్ దేవ్ ఆధ్వర్యంలో గోమాత రక్షణకై ప్రచారములో భాగంగా బుధవారం ఇల్లంతకుంటకు చేరుకున్నారు.స్వామీజీ మాట్లాడుతూ భారతదేశం అంతటా గోసేవ సమానంగా జరిగేలా,గోవధను పూర్తిగా నిషేధించేలా చట్టాలు రూపకల్పన చేయాలని అన్నారు.గోమాత శరీరంలో 33 కోట్ల దేవతల ఆధ్యాత్మిక శక్తి దాగి ఉంటుందన్నారు.ఆవు లేకుండా భారతీయ సంస్కృతి,సంప్రదాయం,విలువలు,జీవనశైలిని ఊహించలేమన్నారు.ఏప్రిల్ 27వ తేదీని గోమాత గౌరవ దినోత్సవంగా భావిస్తూ భారతీయులు,గోప్రేమికులు 31 డిమాండ్లతో దేశంలోని అన్నిమండల కేంద్రాల్లో సంబంధిత మండల తహశీల్దార్ లను కలిసి గోమాతను జాతిమాతగా గుర్తించేందుకు వినతిపత్రం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో గోప్రేమికులు ఓం సింగ్ రాజ్ పురోహిత్,శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి,బాబుసింగ్ పాల్గొన్నారు

జగిత్యాల వార్త



# దళితవాడల అభివృద్ధికి పెద్దపీట

**ఆరు గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన**

**42.50 లక్షల సిసి రోడ్డు పనులకు భూమిపూజ**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో పలు గ్రామాలలోదళితవాడల అభివృద్ధికి పెద్దపీట వేస్తు మండలంలోని ఆరు గ్రామాల్లోఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్42.50 లక్షల సిసి రోడ్డు పనులకు భూమిపూజ చెసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.బీర్పూర్ మండల కేంద్రం లో 12 లక్షలుతుంగురు గ్రామంలో 9 లక్షలుకండ్ల పల్లి గ్రామంలో 7 లక్షల 50 వేలుచర్లపల్లి గ్రామంలో 5 లక్షలుకమ్మునూరు గ్రామంలో 5 లక్షలురంగాసాగర్ గ్రామంలో 4 లక్షలు మొత్తంగా 42.50 లక్షల రూపాయలు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ నిధులను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ రీదీదిది జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఈఈ లక్ష్మణ్ రావు, డిఈ మిలింద్, ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమయ్య, సర్పంచులు పొరం మండల అధ్యక్షులు రాజగోపాల్ రావు, ఎలమట్ల హరీష్, మసీదు తిరుపతి, బోద సాగర్, సత్తెమ్మ సురేందర్, తోట శ్రీనివాస్ మరియు నాయకులు వెంకటేష్ యాదవ్, నారపాక రమేష్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రామకిస్తూ, గంగాధర్, అశోక్, శ్రీనివాస్, గంగరాజం, ఉప సర్పంచులు మల్లేశం, లింగన్న, రవి, గంగన్న, మాజీ సర్పంచులు నరేందర్, రవి, సంపత్, ప్రభాకర్, ఆర్ ఐ లు, ఏఈ లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యాధన్ స్కాలర్‌షిప్‌కు కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఖివిద్యాధన్ఖి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహించిన రాత పరీక్ష ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచి!!నఆర్. ఆశ్రిత వర్మ, కె. శివ ప్రసాద్, టి. శ్రేణి!!కఈ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా ఎంపికైన ప్రతి విద్యార్థికి వారి ఉన్నత చదువుల నిమిత్తం మొత్తం సుమారు 75,000 రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. తాజాగా ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, మొదటి విడతగా ఒక్కొక్కరికి 10,000 రూపాయల నగదును అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్న విద్యాధన్ నిర్వాహకులకు పాఠశాల వర్గాలు కృతజ్ఞతలు తెలిపాయి. విద్యార్థుల ఘనతపై పాఠశాల ప్రిన్సిపాల్ సరితదేవి, వైస్ ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజా పాలనలో భాగంగా గర్భిణీలకు వైద్య సూచనలు

**గర్భిణీలు ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గర్భిణీలు ప్రతినెలా వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు మేరకే జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు అనుసరించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారం, నియమిత పరీక్షలు మరియు ప్రసవానికి ముందస్తు ఏర్పాట్లపై వైద్యులు సలహాలు సూచనలు చేశారు. గర్భధారణ సమయంలో తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవానికి (నార్మల్ డెలివరీ) ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూగర్భిణీ మహిళలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సుజాత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జైపాల్ రెడ్డి, సూపరిండెంట్ కృష్ణమూర్తి, సంబంధిత అధికారులు , పాల్గొన్నారు.

## జగిత్యాల సూర్య గ్లోబల్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

పట్టణంలో ధర్మపురి రోడ్ లో సూర్య గ్లోబల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో కళకళలాడింది. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకుని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులను ఒక్కొక్కరిని వేదికపైకి ఆహ్వానించి, ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్లు వారి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అభినందనలు తెలుపుతూ వారి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. విద్యతో పాటు మంచి విలువలు, నైతికతలను అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. పిల్లల అభివృద్ధికి తోడ్పడిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, ప్రశాంత్ రావు, మోనిక రావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు తమ అంకితభావంతో విద్యార్థులను ఈ స్థాయికి తీసుకువచ్చారని కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## కొడుకులపై ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్ర వార్త:

జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రానికి చెందిన ఆఫ్సరీ బేగం (72) అనే వృద్ధురాలిని కొడుకులు అబ్దుల్ ఫహీం, అబ్దుల్ ఖయ్యుమ్, అబ్దుల్ నయీమ్ లు పోషించక ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. కాగా బుధవారం ఆ వృద్ధురాలు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో తన గోడు విలేకరులకు వినిపించారు. తనకు సంబందించిన భూములు తీసుకున్న కొడుకులు, తన ఆరుగురు కూతుర్లకి సైతం ఎలాంటి ఆస్తులు ఇవ్వకుండా, తనను పోషించక ఇంట్లోంచి గెంటివేశారని ఆ తల్లి రోధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన మూడో కొడుకు నుంచి చట్ట ప్రకారం నెలకు రూ. 10 వేలు ఇప్పించాలిని, మిగితా ఇద్దరు కొడుకుల నుంచి సైతం చెరి రూ. 10 వేలు ఇప్పిస్తూ తన ఇంటిని తనకు స్వాదీనం చేయించాలని ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి డి. రమేష్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి ), సెక్షన్ 23 ల కింద కేసులు నమోదు చేశారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, వృద్ధురాలి కూతుర్లు పాల్గొన్నారు.

## షకీల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:!!



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామానికి చెందిన స్థానిక నాయకులు షకీల్ సోదరుడు అఖిల్ ఇటీవల మరణించడంతో, బుధవారం వారి నివాసానికి వెళ్ళిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అఖిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బూరి మల్లేశం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, నలువల సురేష్, ఆసిఫ్, దాసరి సతీష్, కొప్పు మహేష్, ఎంసి డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి, మనోజ్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఈవీఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బుధవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షి ంచాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మరియు కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు న్యాయవాదుల నిరసన

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:**

వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది మాజీ అధ్యక్షుడు పిట్టల భూమేష్ పై, రౌడీ షీటర్ అనుచిత వ్యాఖ్యలతో బెదిరింపులకు పాల్పడిన




ఘటనను ఖండిస్తూ బుధవారం కోర్టు ఆవరణలో కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కోర్టు ఆవరణలో వారి నిరసన తెలిపారు. న్యాయవాదుల పట్ల ఇలాంటి ఘటనలను ఖండిస్తూ భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు.సంబంధిత వ్యక్తులపై పోలీసులు చర్యలు చేపట్టాలని అసోసియేషన్ గడ్డం లక్ష్మణ్ ఈ సందర్బంగా డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శివకుమార్, కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, అనురాధ, బి శాంతికుమార్, బెజ్జంకి శ్రీనివాస్ , న్యాయవాదులు పూరెల్లి రాములు, కల్లేపల్లి లక్ష్మయ్య, తుమికి పవన్, వేణుగోపాల్, పాల్గొన్నారు.

## వేగురుపల్లిలో ఉచిత వైద్యశిబిరం.

**మానకొండూర్ : ప్రభాతవార్త :**

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వేగురుపల్లి గ్రామంలో వెల్ది (లక్ష్మీపూర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని



గ్రామ సర్పంచ్ పాడల సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రోగులకు షుగర్, బీపీ, అవసరమైన వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడాల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రికి ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్కూరి వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు చర్లపల్లి నరసయ్య గౌడ్, బండారి రంగయ్య, పత్తేం మధు,కరోబర్ రంగారెడ్డి,వైద్యాధికారి డా.సాయిప్రసాద్, ఎంఎల్ హెచ్పి కె.స్వప్న హాజీబాబా, హెచ్ఎస్ శారదా, ఏఎన్ఎంలు మరియా, జె. శిరీష,ఆశా, వర్కర్స్ పుష్పలత,విజయ, అంజలి,భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్ బి మంజూల, సిఏ కోట కవిత

## ఉల్లంపల్లిలో కూరగాయల సంత ప్రారంభం సర్పంచ్ అలువాల శంకర్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం, స్థానిక రైతులకు ప్రోత్సాహం కల్పించేందుకు, ఉల్లంపల్లి గ్రామంలో ఇక నుంచి ప్రతి బుధవారం కూరగాయల సంత నిర్వహించబడుతుందని సర్పంచ్ అలువాల శంకర్ తెలిపి ఈ సందర్భంగా కూరగాయల సంత ప్రాంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కూరగాయల మార్కెట్ ద్వారా గ్రామ ప్రజలకు తాజా కూరగాయలు తక్కువ ధరలకు అందుబాటులో ఉండటంతో పాటు, రైతులు తాము పండించిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశం లభిస్తుందన్నారు.ఇది నిజంగా రైతులకు ఏంతో లాభదాయకంగా ఉండటంతో పాటు మధ్యవర్తుల సమస్యలను తగ్గిస్తుందన్నారు.ప్రతి బుధవారం సాయంత్రం గ్రామ పంచాయితీ పరిధిలో ఈ మార్కెట్ నిర్వహించబడుతుంది. గ్రామ ప్రజలు, సమీప ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్థానిక రైతులను ప్రోత్సహించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.గ్రామాభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొంటూ, అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానవేణి జితేందర్, వార్డు సభ్యులు సుదగోని ఇందిర, కొత్త మధు,మాజీ ఉప సర్పంచ్ కోల వెంకటస్వామి, కొత్త బాలయ్య,కోల ఎల్లవ్వ, ఆరెపల్లి వెంకవ్వ, గడ్డం రజిత, కమల తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి ఎన్నో ఏళ్ల నుండి ఎదిరి చూస్తున్న తారు రోడ్డు పనులు కూడా చక చక సాగుతున్నాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## యాండీఆర్‌టిబి చికిత్సలో శస్త్రచికిత్స కీలక పాత్ర

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

భారతదేశంలో ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారిన మల్టీడ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (యాండీఆర్‌టిబి) నిర్వహణలో మందులతో పాటు శస్త్రచికిత్స కూడా అత్యంత కీలకమని హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ డాక్టర్థోరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు..బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు...సాధారణ టీబీ మందులకు లొంగని ఈ వ్యాధిని నయం చేయడానికి బహుళ విభాగాల సమన్వయం అవసంˇమని ఆయన



అభి ప్రాయం వ డ్డా రు .సాధారణ టీబీని మందులతో నయం చేయవచ్చు కానీ, కీలకమైన ఫార్మ్‌లైన్ మందులకు టీబీ బ్యాక్టీరియా నిరోధˇకతను పెంచుకు న్నప్పుడు అది యాండీఆర్ టిబిగా మారుతుందన్నారు.యాండీఆర్ టిబి చికిత్సకు డ్రగ్ థెరపీ పునాది వంటిదన్నారుఅయితే, మందులు వాడుతున్నా వ్యాధి తగ్గని పక్షంలో లేదా ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతిన్న సందర్భాల్లో శస్త్రచికిత్స ఒక అద్భుతమైన మార్గం అని తెలిపారు.సరైన సమయంలో సర్జరీ చేయడం వల్ల రోగి త్వరగా కోలుకోవడమే కాకుండా, వారి జీవన నాణ్యత కూడా మెరుగుపడుతుం దన్నారు.ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తులలోని ఒక నిర్దిష్ట భాగానికి మాత్రమే పరిమితమైనప్పుడు,సరైన మందులు వాడుతున్నప్పటికీ ఇన్ఫెక్షన్ తగ్గకుండా వేధిస్తున్నప్పుడు, ఊపిరితిత్తులలో పెద్ద రంధ్రాలు ఏర్పడటం లేదా ఒక ఊపిరితిత్తు పూర్తిగా దెబ్బతినడం,దగ్గినప్పుడు విపరీతంగా రక్తం పడటం,మందులతో తీవ్రమైన దుష్ప్రభావాలు ఎదురైనప్పుడు,మందులు పని చేయనప్పుడుఅధునాతన చికిత్సా పద్ధతులువ్యాధి తీవ్రతను బట్టి యశోద హాస్పిటల్స్‌లో లోబెక్టోమీ, సెగ్మెంటెక్టోమీ లేదా పల్మోనెక్టోమీ వంటి అధునాతన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.టీబీ వ్యాప్తిని అరికట్టడానికి,ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడానికి ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలన్నారు.దీర్ఘకాలిక దగ్గు, కఫం ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు.చికిత్సను మధ్యలో ఆపేయడం వల్లే డ్రగ్ రెసిస్టెన్స్ (యాండీఆర్ టిబి) ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.

## సేఫ్ మదర్ డే కార్యక్రమం నిర్వహణ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం బుధవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ హాజరై మాట్లాడారు..గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం, సమాజం బాధ్యతని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూగర్భిణీలు గర్భధారణ సమయంలో నిర్దిష్టంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల



సూచనలు పాటించాలని సూచించారు. పభుత్వం గర్భిణీ స్త్రీల,శిశువుల ఆరోగ్య రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని,ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరారెడ్డి, డబ్ల్యూవో సరస్వతి,పిఓఎం హెచ్ న్ డాక్టర్ సన, వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు,ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## డంపింగ్ యార్డు ఏర్పాటును రద్దు చేయండి..

### కలెక్టర్‌కు వినతి పత్రం..

### ప్రజల ప్రాణాలు ముఖ్యం.. ఓడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించతలపెట్టిన డంపింగ్ యార్డు నిర్మాణం ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందని, వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, తక్షణమే డంపింగ్ యార్టు నిర్మాణం ఏర్పాటు రద్దు చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చిత్రమిశ్రాను స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసారు. ఇప్పటికే ప్రజల వ్యతిరేకతను రాష్ట్ర మంత్రులతో, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఈ విషయంపై విజ్ఞప్తులు చేయడం జరిగిందని ప్రణవ్ బాబు స్పష్టం చేసారు. హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌పై ప్రజల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తుతున్నాయని,



ప్రజల ప్రాణాలతో పాటు వ్యవసాయ పంట భూములు, పశుపక్షాదులకు ప్రమాదం పొంచి ఉందని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రాతో ప్రణవ్ సుదీర్ఘంగా చర్చించారు. డంపింగ్ యార్డు నిర్మాణాన్ని నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ప్రజల మనోభావాలను గౌరవించి డంపింగ్ యార్డు నిర్మాణం తక్షణమే రద్దు చేసుకోవాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే హుజురాబాద్‌లో అఖిల పక్ష సంఘాలు, కులసంఘాలు, రిలే నిరాహారదీక్షలు చేస్తున్న విషయాన్ని కలెక్టర్‌కు వివరించారు. ప్రజల వ్యతిరేకతకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రణవ్ బాబు వెల్లడించారు.

## ఇసుక తీస్తే ఇక్కట్లే.....

### అక్రమరవాణాపై పోలీసుల ఉక్కుపాదం సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని సీపీ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 కేసులు నమోదు చేసి, 139 వాహనాలను స్వాధీనం చేసుకుని, 161 మంది నిందితులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలో 15 కేసులు, 12 వాహనాల స్వాధీనం, 15 మంది నిందితులపై ,రూరల్ డివిజన్ పరిధిలో అత్యధికంగా 73 కేసులు, 79 వాహనాల స్వాధీనం, 98 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇహుజురాబాద్ డివిజన్ పరిధిలో 32 కేసులు, 48 వాహనాల స్వాధీనం, 48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.ఈ ఏడాదిలో ఇప్పటివరకు కమిషనరేట్ పరిధిలో మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది



నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు. అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, విక్రయాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ రద్దుకు ప్రభుత్వం కృషి

**-- దీక్షలతో పని కాదు.... ప్రభుత్వం ఆదేశాలతో డంపింగ్ యార్డ్ రద్దు**

**-- హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ రద్దు కు ప్రభుత్వం కృషి చేస్తుందని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న 17వ రోజు నిరసన దీక్షలో రిటైర్డ్ ఉద్యోగులు తమ గళం వినిపించారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్



పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలకు నష్టం కలుగుతుందనే ఉద్దేశంతో హుజురాబాద్ మున్సిపాలిటీ మొదటి తీర్మానం డంపింగ్ యార్డ్ రద్దును చేశామని అన్నారు. హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు సహకారంతో దీని రద్దు కోసం తాము ఆయన వెంట ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి,



ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు, జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రాకు డంపింగ్ యార్డ్ విషయంలో ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు నష్టం కలిగించే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు పరిచే వరకు తాము జేఏసి ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామని అన్నారు. దీక్షలతో పని కాదని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తేనే డంపింగ్ యార్డ్ రద్దు అవుతుందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, సందమల్ల పుణ్య, కోయల్కార్ భారతి, జున్నుతుల భాస్కర్, వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రమేష్, గోస్కుల రాజ్ కుమార్, ఎండి. ఖాలిక్ హుస్సేన్, ఇల్లందుల సమ్మయ్య, నాంపల్లి శ్రీనివాస్, నాయకులు మేకల తిరుపతి, సొల్లు బాబు, బాలాజీ, బాబు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. ఉస్మాన్ పాషా, నాయకులు గంజి జవర్ధన్, రవిశంకర్ శుక్ల, కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, లక్ష్మినారాయణ, బుర్ర ఆగయ్య, శివారెడ్డి, బెల్లి రాజయ్య, ఇలాసాగరం వీరస్వామి, షరీఫ్, దుర్గాజీ, అఖిలపక్ష నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గుడిపాటి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెలకువలతో నైపుణ్యత సాధించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు మెలకువలు నేర్చుకొని నైపుణ్యతను సాధించాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాలలో బుధవారం ఈసీఈ " సంస్మరణం - 26 ఏ జాయ్ ఆఫ్ మెమోరీస్ "" పేరుతో విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ తో ఇటు సాఫ్ట్ వేర్ కు, హార్డ్ వేర్ ఉద్యోగాలకు రెండింటికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ బి. రమేష్, డాక్టర్ ఎన్. శశికళ, గౌరి పుండలిక్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడిలో పిల్లలకు అన్నప్రాసన.

వీణ వంక,ప్రభాత వార్త:

ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం మండలములోని



లస్మక్కపల్లి గ్రామములో నీ అంగన్వాడీ కేంద్రములో ఆరు నెలలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కార్యకర్త అన్నప్రాసన ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ హాజరై అన్నప్రాసన చేశారు..ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ దాసారపు శ్రీనివాస్,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నేడు స్వర్గీయ దామోదర్ రెడ్డి విగ్రహావిష్కరణ....

### మాజీ విండో చైర్మన్

వీణవంక, ప్రభాత వార్త:

నేడు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం సదాశివపల్లి లో వీణ వంక మండలం మామిడాల పల్లి గ్రామవాస్థ్యవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ ఎన్ టి ఆర్ ట్రస్ట్ అధ్యర్యంలో జరుగుతుందని ,ఈ ఆవిష్కరణకు జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కవంపల్లి సత్యనారాయణ,గంగుల కమలాకర్,విజయ రమణ రావులు హాజరవుతున్నారని,దీనికి వీణ వంక మండలం లోని ముద్దసాని అభిమాన నాయకులు, అభిమా నులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని వీణ వంక మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గంగాడి తిరుపతి రెడ్డి బుధవారం తెలిపారు.



## వార్షిక పరీక్షల నిర్వహణను పర్యవేక్షించిన ఎంఈవో

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

2025-26 విద్యా సంవత్సరంలో జరుగుతున్న వార్షిక పరీక్షలను



బుధవారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ఆయన సందర్శించి పరిశీలించారు. వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కావడంతో ఆయన పట్టణంలోని న్యూ శాతవాహన, మాంటిస్సోరి, కృష్ణవేణి లతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పరీక్ష నిర్వహణ జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష నిర్వహణలో పలువురికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రతి పాఠశాల పరీక్షలు నిర్వహించాలని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు నిర్వహించకపోతే చర్యలు ఉంటాయని అన్నారు. ఎంఈఓ శ్రీనివాస్ వెంట సిఆర్పి రంగు దామోదర్ తదితరులు ఉన్నారు.

# హుజూరాబాద్ వార్త

## రైల్వే స్టేషన్లలో లిఫ్ట్, ఎక్సలేటర్ సౌకర్యం కల్పించాలి.. .

**.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతి పత్రం సమర్పించిన డివిజనల్ రైల్వే మెంబర్ అనమాస శ్రీనివాస్..**

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

రైల్వే స్టేషన్లలో లిఫ్ట్ ఎక్స్లేటర్ సౌకర్యం కల్పించాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు డివిజనల్ రైల్వే మెంబర్ అనమాస శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు.హైదరాబాద్ నుండి రామగున్నడ మీదుగా మంచిర్యాల



వెళుతున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణకి సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్లో పలు సమస్యల పైన అనుమాస శ్రీనివాస్ జీన్స్ డివిజనల్ రైల్వే మెంబర్ వినతి పత్రం సమర్పించారు. రవీంద్రఖని జమ్మికుంట బెల్లంపల్లి సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లలో ప్రయానికుల సౌకర్యం కొరకు లిఫ్ట్ ఎస్కలేటర్లలను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ని కోరారు కోరారు.వారు వెంటనే స్పందించి రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి ఎస్కులేటర్లు, లిఫ్ట్ ఏర్పాటుకు కృషి చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామా విజయ్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

### బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ..

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో బహుజన సమాజ్ పార్టీ హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ జీ మాయావతి దిశానిర్దేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ నాయకత్వంలో పార్టీ బలోపేతమే లక్ష ్యంగా తెలంగాణలో రాష్ట్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలుచోట్ల భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఆదిలాబాద్ జోన్ పరిధిలోని నాలుగు పార్లమెంట్ స్థానల్లో ఒకటైన కరీంనగర్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135జయంతి భారీ బహిరంగ సభను బీఎస్పీ ఆధ్వర్యంలో జరుపుతున్నామని తెలిపారు. భాజపా, కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం బీఎస్పీ పార్టీ మాత్రమే అని ఈ బహిరంగ సభకు బీఎస్పీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కమలాపూర్ పరిధిలోని పలు గ్రామాలు నుంచి వేలాదిగా బహుజనులు తరలివచ్చి అంబేద్కర్ స్పూర్తిని చాటిచెప్పాలని సబ్బండ కులాలు బీఎస్పీ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు మారెపల్లి మొగిలయ్య, అసెంబ్లీ ఇంచార్జి అంబాల ప్రభు, హుజురాబాద్ ఉపాధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, మామిళ్ల మొగిలయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# డ్యుయల్ డెస్కుల కంప్యూటర్ల వితరణ



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త**

పెగడపల్లి ఉన్నత పాఠశాలకు డ్యుయల్ డెస్కులు కంప్యూటర్లు సింగరేణి కాలరీస్ కంపెనీ సహకారంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా విద్యాధికారి శారదకార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధుల క్రింద 202526 సంవత్సరమునకు గాను మండలంలోని పెగడపల్లి ఉన్నత పాఠశాలకు 20 డ్యుయల్ డెస్కులు మరియు రెండు కంప్యూటర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగు జగదీశ్వర చారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు ఎన్ టి పి సి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన గ్రామ సర్పంచ్ ఆ రెల్లి రమేష్ గారు మాట్లాడుతూ వీటి పంపిణీ వల్ల పాఠశాల అభివృద్ధిజరుగుతుందన్నారు సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతుందని పిల్లలు సౌకర్యంగా డెస్కుల మీద కూర్చోగలుగుతారని తెలిపారు. మండల మాజీ అధ్యక్షులు గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు దీని ద్వారా ఉన్నత పాఠశాలలో మౌలిక సౌకర్యాలు పెరిగాయని , గ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జంగా మహేశ్వరి, ఉపసర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్టం ప్రకారం నేరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టం ప్రకారం నేరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని, వీటిలో ప్రతి నెల 5 నుండి 10 కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నెలలో కూడా తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం 1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని చెప్పడం నేరమని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను ఫారం ఎఫ్ ద్వారా పొందుపరచాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్, డాక్టర్ అనూష రెడ్డి, కె. రాజగోపాల్, స్వప్న, ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు..



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి. విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల అందించిన విలువలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బంగారంలా మెరవాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రీ-ప్రైమరీ వార్షికోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**





రామగుండం నవోదయ హై స్కూల్లో ప్రీ-ప్రైమరీ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎస్సై సంధ్యారాణి, 26వ డివిజన్ కార్పొరేటర్ బాదావత్ నర్సమ్మ సారయ్య, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బండారపు యాదగిరి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి సంధ్యారాణి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు పిల్లలకు మంచి నడవడిక, సంస్కారం నేర్పించాలని సూచించారు. లేదంటే పెద్దయ్యాక తప్పుదారులు పట్టే అవకాశముందని పేర్కొన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత కథలు చెప్పడం ద్వారా పిల్లల్లో మంచి ఆలోచనలు పెంపొందుతాయని అన్నారు. అలాగే చైర్మన్ బండారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ పిల్లలను పెద్ద లక్ష్యాలతో ముందుకు తీసుకెళ్లేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమం హెడ్మాస్టర్ తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, సెయింట్ జోసెఫ్ స్కూల్ హెడ్ మాస్టర్ నోయల్, ఉపాధ్యాయులు జగన్, మధుకర్, అశోక్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఉద్యోగుల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకగా మారేందుకు ప్రతి ఒక్కరూ టీఎన్జీఓ సభ్యత్వాన్ని స్వీకరించాలని టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా ఖజానా కార్యాలయం నుండి 2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ రోజు నుండి విభాగాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క నాన్ గెజిటెడ్ ఉద్యోగి రెండు వందల రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు. టీఎన్జీఓ సంఘ నాయకత్వం ఎప్పుడూ ప్రాథమిక సభ్యునికే మొదటి ప్రాధాన్యతనిస్తూ సమస్యల సాధనకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. తదుపరి జరిగే జిల్లా ఎన్నికల్లో ఆసక్తిగా పాల్గొని, ఉద్యోగుల పక్షాన నిలిచే మంచి నాయకులను ఎన్నుకోవడంలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలో మొదటి సభ్యత్వ రశీదును జిల్లా ఖజానా శాఖ ఉద్యోగి అయిరెడ్డి సందీప్ రెడ్డికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆడెపు శ్రీనివాస్, కరికే స్వప్న కుమారి, నిమ్మల మనెమ్మలకు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, జిల్లా సంఘ బాధ్యులు శ్రీధర్, మహేందర్, భూమన్న, శిల్ప, సౌమ్య, స్వప్న, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, ప్రేమ్ సాగర్, ఖజానా శాఖ ఉద్యోగులు సంతోష్, శ్రీనివాస్, రవి, మనెమ్మ, ప్రకాష్, హారిక, దివ్య, అరవింద్ పాల్గొన్నారు.

# గోదావరిఖని ఆసుపత్రికి నూతన జీవం

**రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ భవనం ప్రారంభంఓపీ 200 నుంచి 1500కు..650 పడకల హెల్త్ హబ్ లక్ష్యం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**







రోగులకు ఆధునిక సదుపాయాలతో మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రూ.23 కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మించిన క్రిటికల్ కేర్ భవనాన్ని బుధవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన చికిత్స అందించేందుకు ఈ భవనం కీలకంగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కొత్త సదుపాయాలు అందుబాటులోకి రావడంతో వైద్య సిబ్బందిపై బాధ్యత మరింత పెరిగిందని, వారు సమర్థంగా సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఒకప్పుడు చిన్న స్థాయి ఆసుపత్రిగా ఉన్న గోదావరిఖని కేంద్రం ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. గతంలో రోజుకు సుమారు 200 మంది మాత్రమే ఓపీ సేవలు పొందేవారని, ప్రస్తుతం అది 1500 మందికి పెరిగిందని వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెడికల్ కాలేజీ ఏర్పాటుతో పాటు సదుపాయాల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్, సదరం శిబిరాలు, అంతర్గత రహదారుల అభివృద్ధి, పరిశుభ్రత వంటి అంశాల్లో మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం మరో 350 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఉండగా, మొత్తం పడకల సామర్థ్యం 650కు చేరుతుందని చెప్పారు. రామగుండాన్ని ఆరోగ్య హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, వైద్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నా

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**మహిళలే కేంద్రంగా ప్రభుత్వ పథకాల అమలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్రంలో పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గంగాధర మండలం ఇస్లాంపూర్, కోట్ల నరసింహులపల్లి, గర్షకుర్తి గ్రామలలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలనకు , గర్శకుర్తి లో రూ.10 లక్షలు, వెంకంపల్లి లో రూ.5 లక్షల తో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇస్లాంపూర్, మల్లాపూర్, వెంకంపల్లి, మధురానగర్,చర్లపల్లి(ఎన్)బూరుగుపల్లి, కోట్ల నరసింహులపల్లి, కురిక్యాల, గర్శకుర్తి, గట్టుభూత్కూర్ గ్రామాల్లో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న స్వశక్తి సంఘం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని గుర్తు చేశారు. కనీసం గ్రామపంచాయతీలకు సొంత భవనాలను నిర్మించి ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని నూతన గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించి, భవనాలను పూర్తి చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రతి గ్రామంలో శివ శక్తి సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రోల్ మోడల్ గా తీర్చిదిద్దుత మన్నారు. తాహసిల్దార్ అంబటి రజిత , ఎంపీడీవో. రాము, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ,సర్పంచులు రామిడి రాజిరెడ్డి,బారాజు ప్రభాకర్ రెడ్డి , వేముల భాస్కర్, గుండా వేణి లావణ్య తిరుపతి ,ఎడవెల్లి విజయ,కాదరి రేణుక కనకయ్య, రాచమల్ల రవి, దూలం కల్యాణ్,గునుకొండ బాబు, రెండ్ల శ్రీనివాస్,బాసవేణి శ్రీనివాస్,దానే అనసూర్య ఒదేలు, బాబ లక్ష్మి మధు, కవిత మల్లేశం, బిర్ల ఆనందం,అరే రాజశేఖర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య, కర్ర విద్యాసాగర్ రెడ్డి ,మేర్గ కొండయ్య, మంత్రి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పోతారం సర్పంచ్ గోదాదేవి**

మల్యాల/ ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలంలోని పోతారం గ్రామ సర్పంచ్ కొండ పలకల గోదాదేవి అన్నారు, బుధవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు, పిల్లలు గర్భిణీల కు సకాలంలో పౌష్టికాహారం అందజేయాలన్నారు, చిన్నారులు, తల్లులలో పౌష్టికాహార లోపం లేకుండా అవగాహన కల్పించాలన్నారు, ఈ సందర్భంగా తల్లుల సమక్షంలో పిల్లల ఎత్తు బరువు లను పరిశీలించారు, కార్యక్రమంలో వైద్యాధికారి ప్రకాష్ నాయక్, ఏఎన్ఎం తోపాటు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు,

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో యువతీ మిస్సింగ్

**కేసు నమోదు**

మల్యాల/ ప్రభాతవార్త



మండలంలోని నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ కి చెందిన మనీషా ( 20) యువతి ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటిలోనే ఉంటుండగా, బుధవారం ఆమె తల్లిదండ్రులు పని నిమిత్తం బయటకు వెళ్ళగా తిరిగి ఇంటికి వచ్చేసరికి తమ కూతురు ఇంటిలో లేదని, ఆమె కోసం వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని ఈ విషయమై బుధవారం యువతి తల్లి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## ఎలుకల మందు తాగి చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎలుకపల్లి రాయ మల్లయ్య (85) అనే వృద్ధుడు గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో బాధపడు తుండగా, మంగళవారం రాత్రి ఎలుకల మందు సేవించగా వెంటనే 108కి సమాచారం అందించగా అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 10 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని, ఈ మేరకు బుధవారంవృద్ధుని కుమారుడు గంగ మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

## విషాదకర రోడ్డు ప్రమాదం ఆటో డ్రైవర్ మృతి

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోనినూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన అబ్దుల్ వాహేద్ (32) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 7వ తేదీ రాత్రి సుమారు 9:20 గంటల సమయంలో జగిత్యాల నుండి తన ఆటోలో నూకపల్లి వైపు వెళ్తుండగా, కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు (గిళీ 21 ్ర0103) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అబ్దుల్ వాహేద్ తలకు, చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి పంపారు,అయితే 8న ఉదయం సుమారు 6:30 గంటలకు చికిత్స పొందుతూ అబ్దుల్ వాహేద్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని మల్యాల ఎస్ ఐ నరేష్ కుమార్ తెలిపారు,ఈ ఘటనపై బుధవారం మృతుని అన్న షేక్ ఖుద్దూస్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు,

# చొప్పదండి వార్త

## మహిళ శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను సరఫరా చేసింది. బుధవారం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లోని 140 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది హాజరు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి స్మార్ట్ ఫోన్ లను సక్రమంగా వినియోగించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర ప్రాజెక్ట్ సిడిపివో సల్వాజి నర్సింగారాణి, తాహసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రాము, అంగన్వాడి సూపర్వైజర్లు సంతోషి, రేణుక, సుధారాణి, మస్రత్, మిషన్ వాత్సల్య సామాజిక కార్యకర్త కవిత దేవి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని మాజీ స్పీకర్ మధుసూదన చారి బుధవారం కుటుంబ సమేతంగా సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ అర్చకులు వేదొక్త మంత్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేయగా, ఆలయ ఈవో అంజన రెడ్డి శాలువా కప్పి సత్కరించారు, ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు,

## నేడు మల్యాల గ్రామ పంచాయతీలో వేలం పాటలు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ లో గురువారం రోజు పలు వేలం పాటలు నిర్వహించ నున్నట్లు మళ్లీ ఇలా మేజర్ పంచాయతీ ఈవో సంగం శ్రీకాంత్ తెలిపారు,ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని తైబజార్, వాటర్ ప్లాంట్ , షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల కు వేలం పాటల ద్వారా హక్కులు కల్పించేందుకు గాను నిర్వహించే ఈ బహిరంగ వేలం పాటలకు పాల్గొన దలచే వారు గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని,రూ,10 వేల డిపాజిట్ సొమ్ముతో ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించే వేలం పాటలలో పాల్గొనవచ్చునని గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్ తెలిపారు,

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డుల పంట

**అభినందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అరుదైన ఘనతను చాటింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక పురస్కారాల్లో ఏకంగా 4 అవార్డులను కైవసం చేసుకుని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడంతో, పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెస్ట్ సూపరింటెండెంట్ కేటగిరీలో డాక్టర్ శ్రీధర్, ఆరోగ్యశ్రీ సేవల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం, టిహబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు నిర్వహించినందుకు గాను వరుసగా మూడు అవార్డులను మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చేతుల మీదుగా అందుకున్నారని, అలాగే రేడియాలజీ విభాగంలో అత్యధిక స్కానింగ్స్ చేసినందుకు డాక్టర్ సంధ్యారాణి గారికి అవార్డు దక్కిందని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో ఆసుపత్రిలో సుమారు 3 లక్షల ఓపీ, 24 వేల మంది ఇన్‌పేషెంట్లకు సేవలు అందించామని, ఇందులో 780 ఆర్థోపెడిక్, 1020 జనరల్ సర్జరీలు, 2520 కంటి శస్త్రచికిత్సలు, 4800 డెంటల్, 2400



ప్రసవాలు మరియు 3,60,000 ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే 25,200 అల్ట్రా సౌండ్ స్కాన్లు, 5400 డయాలిసిస్ సేవలతో పాటు ఆర్థోస్కోపిక్, లాప్రోస్కోపిక్ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయని, నవజాత శిశు కేంద్రం ద్వారా 800 మందికి పైగా చిన్నారులకు చికిత్స అందించిన వైద్యులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య, మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, గుజ్జుల కుమార్,కొమ్ము సుధాకర్, కౌన్సిలర్లు మంథని నర్సింగ్,ఈర్ల స్వరూప,కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బీఆర్ఎస్ పార్టీకి మాజీ వైస్ ఎంపిపి రాజీనామా

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి మండల మాజీ వైస్ ఎంపిపి పిసరి భూమయ్య బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన రాజీనామా పత్రాన్ని బాల్కొండ నియోజకవర్గ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డికి వాట్సప్ ద్వారా పంపినట్లు తెలిపారు. 2019 నుండి మండలంలోని మానాల గ్రామానికి ఎంపిటీసిగా, రుద్రంగి మండలానికి వైస్ ఎంపిపిగా కొనసాగారు. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కి మంచి సన్నిహితుడిగా పేరుపొందారు. వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేసినట్లు భూమయ్య తెలిపారు.

## నమిలిగుండపల్లి అంగన్వాడిలో అక్షరాభ్యాసం

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త**

వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఈ రోజు అక్షరాభ్యాసం కార్యక్రమంతో పాటు టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులకు మొదటి అక్షరాలను పరిచయం చేస్తూ చదువు పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా అంగన్వాడి సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు అందజేశారు. అలాగే అంగన్వాడి ద్వారా లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు. తల్లిదండ్రులకు అంగన్వాడి సేవలు, పోషకాహారం, ప్రీస్కూల్ విద్య మరియు ఏ.ఎల్.ఎం.ఎస్ (అంగన్వాడి లబ్ధిదారుల నిర్వహణ వ్యవస్థ) గురించి అవగాహన కల్పించారు. ఈ



వివరాలను అంగన్వాడి టీచర్ బాబాయమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి ఆయమ్మ సుమలత తల్లిదండ్రులకు వివరంగా తెలియజేశారు.. గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు కూడా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# అడిగితేనే అన్నం..? లేదంటే సున్నం

**సర్కార్ బడిలో వింత ఆచారంకు తెరలేపిన టీచర్లు**

**తింటానని విద్యార్థి చెయ్యెత్తితేనే మధ్యహ్న భోజనం**

**వారికే భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

అన్నం తింటానని చెయ్యెత్తి చెప్తేనే ఆరోజు విద్యార్థికి మధ్యాహ్నం భోజనం దొరుకుతుంది. లేదంటే ఆరోజు పాఠశాలలో పస్తులు ఉండే పరిస్థితి దాపురిస్తుంది." అడగందే అమ్మయినా అన్నం పెట్టదనే " అనే సామెతను అక్షరాల ఈ సర్కార్ బడిలోని ఉపాధ్యాయులు నిజం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం తినే విద్యార్థులు పాఠశాలకు రాగానే ఉపాధ్యాయులకు చేయెత్తి తమ పేరును నమోదు చేసుకుంటేనే ఆరోజు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు లభిస్తుంది. లేదంటే పస్తులుండి ఇంటికి వచ్చాక భోజనం చేసే పరిస్థితి కోనరావుపేట మండలం మరిమడ్ల జడ్పి ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఒంటిపూట బడి జరుగుతున్నప్పటి నుండి, విద్యార్థులు సరిగ్గా పాఠశాలలో భోజనం చేయడం లేదని, చేసిన వంట అంత బయట వేసే పరిస్థితి నెలకొందని ఆలోచన చేసిన ఉపాధ్యాయులు ఒక వింత ఆచారానికి తెర లేపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు రాగానే భోజనం చేసేది, లేనిది రిజిస్టర్ లో పేరు నమోదు చేసుకునే విధంగా చెయ్యెత్తి నే పేరు నమోదు అవుతుంది. ఈ విధంగా చెయ్యెత్తి నా వారికే ఆ పూట భోజనం తయారు చేసేందుకు ఉపాధ్యాయులు ఏర్పాటు చేస్తారు. ఇలా పాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్నప్పటికీ పర్యవేక్షి ంచాల్సిన అధికారులు జిల్లా సరిహద్దులో పాఠశాల ఉండగా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఉపాధ్యాయుల పనితీరు ఇష్టారాజ్యంగా తయారయింది. . మిగతా 48 మంది విద్యార్థులకు వంట చేసే క్రమంలో మధ్యాహ్న భోజనం మిగులుతుందని, పేర్లు నమోదు చేసుకున్న వారికి భోజనం పెడతామని నిబంధన తీసుకురావడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల కోసం చేసిన వంటకాలు పాడైపోతున్నాయని కుంటి సాకు చెబుతున్న ఉపాధ్యాయుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతుందని, ఉపాధ్యాయుల జీతాల నుండి కట్ చేసి భోజనాలు పెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ వింత ఆచారానికి తెరలేపిన ఉపాధ్యాయులను విలేకరులు వివరణ అడగగా పొంతన లేని సమాధానాలతో పాటు, విద్యార్థులు భోజనం చేయకపోవడంతో వంటకాలు అన్ని పాడైపోవడం వల్ల ఈ విధంగా చేయడం జరిగిందని సమర్థించుకునే సమాధానాలు చెప్పుకొచ్చారు.

**ఆలా చేయడం తప్పే**

శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు మరిమడ్ల విద్యార్థులు భోజనం చేసేందుకు చెయ్యెత్తి పేర్లు నమోదు చేస్తేనే భోజనం పెట్టడం అనేది తప్పే జరిగిందని, మరో మారు ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటా. ఈసారికి మన్నించండి.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుభిక్షం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త**

:ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 89 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రూ. 35 లక్షల 67 వేల విలువగల చెక్కులను 116 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు రూ.5లక్షల బీమా కల్పించనున్నామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రూ .2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. గతంలో ఇందిరా గాంధీ ప్రారంభించిన పథకాలు నేటికీ కొనసాగుతున్నాయి అన్నారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కులం,మతం,ప్రాంతం చూడకుండా పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులకు మాత్రమే మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయంగా తెలంగాణ రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, తహసిల్దార్ వరలక్ష్మి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల అందజేత

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసినట్లు మిర్యాల్ కార్ బాలాజీ తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బపై తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ఏపీవో శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కట్ట లింగంపేటలో అక్షరాభ్యాసం

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం కట్ట లింగంపేట అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచి ఆవారి రమేష్ అక్షరాభ్యాసం నిర్వహించారు, అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలకు వివరించారు, అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల పిల్లల తల్లులు పాల్గొన్నారు. కట్ట లింగంపేటలో అక్షరాభ్యాసం చందుర్తి ప్రభాతవార్త చందుర్తి మండలం కట్ట లింగంపేట అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచి ఆవారి రమేష్ అక్షరాభ్యాసం నిర్వహించారు, అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలకు వివరించారు, అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు, పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులు రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న అన్నారు. ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం ఓసిపి -1, ఓసిపి -2 గని వద్ద కార్మికులు నల్ల జెండాలు పట్టుకొని లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహిద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తులు పొగబాంబు లు వేశారని, బ్రిటిష్




సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను, ప్రజా పోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను వారు విసిరారని వివరించారు. పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం, పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50 కోట్ల మంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు నాలుగు లేబర్ కోడుల ను రూపొందించారని దాని స్థానంలో కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేశారన్నారు. 140 ఏళ్ల క్రితమే 8గంటల పనిదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం అనుభవిస్తుందని దీని గుర్తింపుగా ప్రపంచ కార్మిక దినోత్సవం (మే.డే) ను జరుపుకుంటున్నారని గుర్తుచేస్తూ మోడీ ప్రభుత్వం పనిదినాన్ని ఎనిమిది గంటల పనిని 12 గంటల నుండి 14 గంటలకు పెంచేందుకు లేబర్ కోడులలో అవకాశం కల్పించింది అన్నారు. కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరమైన దుర్మార్గపు మోడీ లేబర్ కోడులకు వ్యతిరేకంగా లేబర్ కోడులు రద్దు కోసం నిరంతరం పోరాడుతామన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టీయు నాయకులు పి. రమేష్, పి. రాజనర్సు, జి. లింగన్న, ఎస్. కే ఇమామ్ , ఏం. ఓదెలు, శ్రీనివాస్, సది, రవి, శ్రీనివాస్, ఏం. లక్ష్మీ , సావిత్రి, ఎస్. ఓదెమ్మ , కనక లక్ష్మీ, రాధ, రాజేశ్వరి, స్వప్న, రాజ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త

## చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం లోని పలు గ్రామ పంచాయతీ లలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రయాణికులు బాటసారులు సద్వినియోగం చేసు కోవాలని ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. బుధవారం రామగిరి మండలం లద్నాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ జడ్పీ సీఈవో ఇన్చార్జి డిపిఓ కాసర్ల నరేందర్ ఆదేశాముల మేరకు ఎండలుముదురుతున్నందున ప్రయాణికులు మరియు బాటసారులకు త్రాగునీటి సదపాయం కల్పించడానికి గ్రామ పంచాయతీ పరిధిలోని బస్టాండ్, రోడ్డు ప్రక్కన మరియు గ్రామ కూడళ్ళలో చలివేంద్రములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాలలో వాటర్ ను నింపే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రయాణికులు బాట సారులు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాతృత్వం మధురిమను కాపాడుకుందాం
## సేఫ్ మదర్ డే పై అవగాహన



రామగిరి ప్రభాత వార్త

మాతృత్వం మధురిమను కాపాడుకుందామని, ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సేఫ్ మదర్ డే కార్యక్రమం నిర్వహించాగాముఖ్యఅతిథిగా హాజరై ఆమెమాట్లాడారు. ఈనెల 6 నుండి 11 తేదీ వరకు హెల్త్ వీక్ నిర్వహించడంజరుగుతుందని ఇందులో భాగంగా పన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో "సేఫ్ మదర్ డే "కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ఆరోగ్యవంతమైన శిశువులు జననంపై హెల్త్ మరియు న్యూట్రిషన్ కుసంభదించి గర్భవతులకు, బాలింతలకు మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ భరత్, పంచాయతీ సెక్రటరీ, ప్రేమలత, ఏఎన్ఎంలు. మేకల రాణి, జీదుల శారద, ఆశ వర్కర్లు. ఎంపటి శిరీష, కాసిపే ట సుమలత, అంగన్ వాడి టీచర్లు, చేతి రాజ్యలక్ష్మి, మంజుల, స్వశక్తి గ్రూప్ సిఎ గాజుల వనిత పాల్గొన్నారు.

## మహాముత్తారంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం.

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా విహెచ్ఎన్ సీ సమావేశం గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వ సేవలు అందాలని సర్పంచ్ బాపు ఆదేశించారు. మండలంలోని మహ ముత్తారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం 99 రోజుల ప్రజా



పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొండగోర్ల బాపు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని ప్రజల ఆరోగ్యం, పౌష్టికాహారంపై కీలక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ సేవలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చిన్నపిల్లలకు సకాలంలో వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా చూడాలని కోరారు. ఆరోగ్య రంగంలో అభివృద్ధి సాధించడం ద్వారా మహ ముత్తారంను ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచేలా విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దీప్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ లో గల హిల్పోర్ట్ హై స్కూల్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినకరీంనగర్ మెడికవర్ వారి ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ పటేల్ తెలిపారు. కృష్ణవేణి విద్యా సంస్థల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు దాదాపు 300 మంది విద్యార్థుల తల్లిదండ్రులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలునిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత బిపి, షుగర్ పరీక్ష, ఈసీజీ, టూడీ ఏకో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ఎంబిబిఎస్ డాక్టర్ లోకేష్ ఎండి డాక్టర్ విద్యా ప్రకాష్ ఎంబిబిఎస్ సెంట్రల్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ హెడ్ కోట కర్ణాకర్, క్యాంపు కో ఆర్డినేటర్ వేముల శ్రీకాంత్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఇబ్బంది లేకుండా చూడండి

రామగిరి ప్రభాతవా ర్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి కూలీలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కోరారు. గ్రామంలో కొందరికి ఐరిష్ ఈ కేవైసీ సరిగ్గా రావడంలేదని సింగరేణి కార్మికుల కుటుంబాల నుండి ఉపాధి పనులకు తీసుకోవడం లేదని ఆవేదనతో పనిచేస్తూ సర్పంచ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి ఆదేశాలతో ఉపాధి ఇంచార్జ్ ఏపీఓ వరకొల్ల మోనిక, టెక్నికల్ అస్సిటెంట్ మల్క అఖిల రామగిరి ఖిల్లాలో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లారు. అక్కడ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. సక్రమంగా పని జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి కుమార్ ఉన్నారు.

## చదువు, క్రీడలతోనే మంథని జేఎన్టీయూ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు



రామగిరి ప్రభాతవార్త

చ్తదువు, క్రీడలతోనే కళాశాలకు పేరు ప్రఖ్యాతలు వస్తాయని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. బులుసు విష్ణువర్ధన్ అన్నారు. ఇటీవల హుజూరాబాద్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మంథని జేఎన్టీయూ విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. బాలుర బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో బి. సాయిదీప్ మరియు సిహెచ్. వంశీ ప్రథమ బహుమతి, బాలికల బాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో యం. మైత్రి ప్రథమ బహుమతి, బాలికల క్యారమ్ సింగిల్స్ విభాగంలో పి. అలేఖ్య ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికీ ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు

**గొల్లపల్లి , ప్రభాతవార్త :**

మండలం లోని తిరుమలపురం అంగన్వాడి కేంద్రంలో బుదవారం శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందించి అన్న ప్రాసన,అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, శిశువులకు ఆశీర్వచనాలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామ బాలల సంక్షేమం కోసం అంగన్వాడి సిబ్బంది చేస్తున్న



సేవలను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రమ్, ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు, ఎం.ఎల్.హెచ్.పీ మోనిక, ఏఎన్ఎం లక్షి ౣ, అంగన్వాడి టీచర్లు లాల్ బీ, హరిత, ఆశా కార్యకర్తలు మంగ, ఉమా, అంగన్వాడి ఆయా రాజమ్మ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ వివాదం

### తహసీల్దార్, ఎంపీడీవోలకు పాలకవర్గం వినతి

**బుగ్గారం ప్రభాతవార్త:**

బుగ్గారం మండలంలోని మద్దునూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీపై వివాదం చెలరేగింది. గ్రామ సర్పంచ్ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా కాంగ్రేస్ నాయకులు చెక్కులు పంపిణీ చేయడాన్ని ప్రోటోకాల్ ఉల్లంఘనగా ఆరోపిస్తూ తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు.గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి లు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అయితే ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, వారిని పక్కనపెట్టి కార్యక్రమం నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధమని,



ప్రోటోకాల్ ఉల్లంఘనగా భావిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ పాలకవర్గం తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.వినతిని స్వీకరించిన అధికారులు ఈ అంశంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :**

ప్రేమ, పెళ్లి పేరుతో ఓ యువతిని వేధింపులకు గురిచేసిన యువకుడిని సిరిసిల్ల పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరించినట్టు . సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి బుధవారం వెల్లడించారు.రుద్రంగికి చెందిన సింగారపు గణేష్ అనే యువకుడు, ఓ యువతితో పరిచయం పెంచుకున్నాడని తాను ప్రేమిస్తున్నానని, తననే పెళ్లి చేసుకోవాలని కొంతకాలంగా ఆమె వెంటపడి తీవ్రస్థాయిలో వేధింపులకు గురి చేస్తున్నాడని బాధితురాలు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడు గణేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.ఎ.ఆకతాయిల చేతిలో వేధింపులకు గురయ్యే యువతులు, మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. పోలీసులను ఆశ్రయించే బాధితుల వ్యక్తిగత వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ నాగేంద్రచారి ఈ సందర్భంగా భరోసా కల్పించారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కళ సహకారం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కళ సహకారం అవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అన్నారు. బుధవారము గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కళ సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ఆజం, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎలుక రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దూరి గణేష్ గౌడ్, ఎలుక మహేష్, వేశాల వెంకటి, గంధ్యాడపు శంకర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మకు బోనాలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో దుర్గమ్మకు బోనాల పండుగను నిర్వహించారు. మహిళలు ఒక్క పొద్దులతో బోనాల వండి డబ్బు చప్పులతో, బైండ్ల వారి నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రెండు 33౹౹కేవీ సబ్ స్టేషన్లు మంజూరు

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సరఫరాను బలోపేతం చేయడం,వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం లక్ష ్యంగా మరో రెండు కొత్త 33/11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేసినట్లు ఎన్పీడీసీఎల్ సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి వెల్లడించారు.తంగళ్ళపల్లి మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయబడిందని,ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన తర్వాత పాపయ్యపల్లి గ్రామంతో పాటు తాడూరు,గోపాల్ రావు పల్లి , బెంద్రం పల్లి గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించబడుతుందన్నారు.దాదాపు రూపాయలు 7 కోట్ల తో ఈ సబ్ స్టేషన్ ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు..

## మాటతప్పని బండిసంజయ్

**ముస్తాబాద్ ప్రభాతవార్త**

:రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామల్లో త్రాగు నీటి సమస్య లేకుండా చేస్తానన్న సంకల్పముతో కేంద్రమంత్రి బం డిసంజయ్ నిధులతో బుధవారం మోర్రయిపల్లె గ్రామములో బీజేపీపార్టీ జిల్లాఅధ్యక్షుడు రెడ్డబోయినగోపి టెంకాయ కొట్టి బోర్ నీ ప్రారంభించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మేన్గనిశ్రీనివాస్, అవునూర్ సర్పంచ్ నక్క దాసరిరవి,బీజేపీ మండల అధ్యక్షులు సొల్లక్రాంతి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లరపు సంతోష్ రెడ్డి,కార్యదర్శి మీసనంజీవ్,మెరుగు ఆంజగౌడ్,ఎదునూరిగోపి, కుడుకల జనార్ధన్,వార్డు మెంబర్ లు తిరుపతి,గ్రామ ప్రజలు బీజేపీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ఉరివేసుకుని యువకుడు మృతిచెందిన ఘటన ముస్తాబాద్ మండలం పోతూగల్ గ్రామములో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోతూగల్ గ్రామానికి చెందిన డానినర్సి ంలు(38) అనే యువకుడు అప్పులబాధ భరించలేక బుధవారం సాయంత్రం ఇంట్లోఎవరు లేని సమయములో ఉరి వేసుకుని మృతి చెందాడు.ఇంకా మృతుని వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## చందుర్తిలో ప్రారంభమైన పెద్దమ్మ తల్లి జాతర

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండల కేంద్రంలో ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే పెద్దమ్మతల్లి పండగ జాతర బుధవారం ప్రారంభమైంది, పెద్దమ్మతల్లి ఉత్స వాల్లో భాగంగా బుధవారం పెద్దమ్మతల్లికి జోగు ఎత్తే కార్యక్రమాన్ని నిర్వహించారు, 9వ తేదీన గురువారం పోచమ్మ తల్లి బోనాలు, 10 వ తేదీన శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాలను ఇంటింటికి సమర్పించడం జరుగుతుందని ఈ పెద్దమ్మతల్లి ఉత్స వాలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు, ఈ ఉత్స వాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పెద్దమ్మ తల్లి జాతర ఉత్స వాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ధర్మపురి వార్త



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

**బుగ్గారం ప్రభాతవార్త:**



బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం రోజున సర్పంచ్ నక్క రాజవ్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దయానిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అం దజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సుమారు రెండు లక్షల 50 వేలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజా పాలన పేరుతో పేద ప్రజల సంక్షేమం,ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఇలా రకరకాల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమాల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంగ శ్రీనివాస్,లింగన్న,పోచమ్మ కమిటీ చైర్మన్ మసర్థి నర్స య్య, పోషన్న,శంకర్,వెంకన్న,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వెల వెల బోతున్న వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులు



**బుగ్గారం ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శేఖల్లలోని రైతు వేదికలో జరుగుతున్న వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులు రోజు రోజుకు వెల వెల బోతున్నాయి. బుధవారం జరిగిన మూడో రోజు శిక్షణా తరగతులకు అతి తక్కువ సంఖ్యలో సభ్యులు హాజరు అయ్యారు. పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల, జిల్లా కలెక్టర్ ల ఆదేశాలు భే ఖాతర్ చేసి మండల అధికారులు నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతుల పట్ల అందరూ నిరాశ, నిస్పృహ లకు లోనవుతున్నారు

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

**ప్రభాతవార్త, పెగడపల్లి,**

మండలంలోని లింగాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా గడ్డం సతీష్, ఉపాధ్యక్షులుగా కాశెట్టి చిన్న రామయ్య, కోశాధికారిగా కాశెట్టి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గాన్ని సర్పంచ్ కాశెట్టి వీరేశం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పేద యువతి వివాహానికి ఎన్నారై దంపతుల సాయం.

**ధర్మపురి,ప్రభాతవార్త.**

ధర్మపురి మండలం,గోవింద పల్లె గ్రామానికి చెందిన పేద యువతి రేణుక వివాహం బుధవారం జరగగా, జగిత్యాలకు చెందిన సత్యసాయి అభయ హస్తం ఆధ్వర్యంలో ఓ ఎన్నారై కుటుంబం రూ.25 వేల సామాగ్రిని అందించారు.రేణుక తల్లిదండ్రులు మరణించడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. సదరు యువతి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న ఆస్ట్రేలియాలో ఉంటున్న జగిత్యాల జిల్లాకు చెందిన ప్రభాస భారతీయుడైన కందుకూరి షణ్ముఖ సాయి కుమార్ స్పందించి తన తల్లిదండ్రులైన రమేష్ అనితల సూచన మేరకు రూ.25 వేల సామాగ్రిని పంపిణీ చేయించారు. సత్యసాయి అభయ హస్తం సభ్యులు వాటిని యువతి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు

# చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయండి

**అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం**

**కలెక్టర్ చిత్రా మిశ్రా మాతా శిశు ఆరోగ్య కేంద్రంతనిఖీ..**

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మహత్తరంగా తీర్చిదిద్దాలని వైద్యాధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేఫ్ మదర్స్ డే కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.కలెక్టర్ మాతా శిశు కేంద్రంలో అన్ని విభాగాలను సందర్శించారు. గైనకాలజిస్టులు పిల్లల వైద్య నిపుణులు రేడియాలజిస్టులతో చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు. అదనంగా ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మెటర్నిటీ వార్డులు స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పోషకాహారానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి పోషకాహారం అందించాలని ఆదేశించారు. పోషకాహారానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఇండెంటు సరిచూసుకోవాలన్నారు. సమయానికి చిన్నారులకు ఆహారం అందించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డిఈఐసి) ను కలెక్టర్ పర్యవేక్షించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు,వివిధ వ్యాధులతో చికిత్స పొందుతున్న వారు శారీరకంగా మానసికంగా ఎదుగుదల తక్కువ ఉన్నవారు పుట్టుకతో వచ్చిన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకుఅత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య బృందానికి సూచించారు.వారికి అన్ని విధాలుగా వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ ఆస్పత్రిలకు దీటుగా ఏమైనా వైద్య పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. చిన్నారులకు ఏ లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు.ఏ ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొత్తానికి కరీంనగర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం అంటే చిన్నారుల వైద్య సంరక్షణ విషయంలో మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు అందరూ కష్టపడి పని చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్నారుల వైద్య సంరక్షణ చర్యలకు సంబంధించి సౌకర్యాలు..సదుపాయాలు ఇతరత్రా అధునాతన పరికరాలు అందించే విషయంలో ఏ సహాయం కావాలన్నా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య బృందం కృషి చేయాలని సూచించారు. చిన్నారులు వారి తల్లిదండ్రులతోనూ వైద్య సేవల విషయంలో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ జి వీరారెడ్డి,ఏఆర్ఎంఒ నవీనా, సుధాకర్,డిప్యూటీ సూపరింటెండెంట్ ఉదయ్ ఆదిత్య గైనకాలజిస్టు, పిల్లల వైద్య నిపుణులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## మానేరు రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయండి

**కరీంనగర్ కు కొత్త శోభ సంతరించుకువాలి**

**కలెక్టర్ చిత్రా మిశ్రామానేరు రివర్ ఫ్రంట్ పనుల ప్రగతిపై సమీక్ష**

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

కరీంనగర్ నగరానికి మరింత అందం చేకూర్చే మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు ఆదేశించారు. మిగిలిన పెండింగ్ పనులను (బ్యాలెన్స్ వర్క్స్) త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తైన పనులు, ఇంకా మిగిలిన పనుల స్థితి, అవసరమైన బడ్జెట్, భూ సేకరణ పురోగతి వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, మిగిలిన పనులను బడ్జెట్ ప్రకారం చేపట్టాలని స్పష్టం చేశారు.బ్యూటిఫికేషన్ వర్క్స్, రైలింగ్, గార్డెనింగ్ వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ద్వారా కరీంనగర్ నగరానికి కొత్త శోభ చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం కార్పొరేషన్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బైపాస్ రోడ్డు నుంచి మానేరు రివర్ ఫ్రంట్ వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్,ఇరిగేషన్ ఈఈ సదయ్య, డీఈలు,తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, టూరిజం కార్పొరేషన్ ఏఈ జీవన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సమాజమే నా కుటుంబం

**నా కుటుంబ సభ్యులను కలవాడికి వచ్చా**

**కోరుట్లకు రావడం ఆనందంగా ఉంది**

**ప్రజల సమస్యల కోసం ఉద్యమిస్తా దుబ్బయ్య,**

**అంజయ్య నా గురువులు**

*కోరుట్ల, ప్రభాతవార్త :*

సమాజమే తన కుటుంబమని ఏ ఒక్క కుటుంబ సభ్యునికి సమస్య వచ్చిన అండగా నిలుస్తానని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తిప్పిన తిరుపతి అలియాస్ దేవ్ జి అన్నారు. 43 సంవత్సరాల ఉద్యమం తర్వాత లొంగిపోయిన మొదటిసారిగా కోరుట్ల పట్టణానికి రావడంతో ప్రజలు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తిరుపతి తన సొంత ఇంటికి చేరుకోగానే కుటుంబ సభ్యులు హారతి ఇచ్చి ఇంటి లోనికి ఆహ్వానించారు. ఇంటిలోకి వెళ్లిన తిరుపతి తాను చదువుకునే గదిని పరిశీలించి, తన తల్లిదండ్రులు,సోదరుని చిత్రపటాలకు నమస్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన పట్టణం కోరుట్ల అని కుటుంబమని, నా కుటుంబ సభ్యులను కలవాడికి వచ్చానని, కోరుట్లకు రావడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో అంత సమానమేనని సమాజంలో ఎక్కడ సమస్య ఉన్న తాను అండగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను పార్టీ వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చానని ప్రజలతో మమేకమై ప్రజల బాగోగులపై తన దృష్టి ఉంటుందన్నారు. కోరుట్ల ప్రజలతో పాటు దేశ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తానని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.నలభై సంవత్సరాల తర్వాత నా ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉందని, నాకు ఇల్లు ఎంత ముఖ్యమో, దేశం కూడా అంతే ముఖ్యమని భావిస్తున్నానని, దేశమంతా నా ఇంటివాళ్లలాగే అనిపిస్తుందన్నారు. తన జీవితంలో ఎన్నో పోరాటాలు ఎదుర్కొని మళ్లీ సాధారణ జీవనంలోకి వచ్చానని తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, బాల్యంలో గడిపిన రోజులు గుర్తుకు వస్తున్నాయని, సమాజంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి ప్రజల కోసం పని చేస్తానన్నారు. గత ఆరు నెలల క్రితం లొంగిపోయిన పసుల వసంత అలియాస్ గాంబాల్ అలియాస్ శాంతక్క దేవ్ జీ ని కలిసి పిడికిలి బిగించి నమస్కరించారు. అనంతరం తాను చదువుకునే సమయంలో కోరుట్ల కు చెందిన గురువులు దుబ్బయ్య, అంజయ్య గుర్తు చేసుకున్నారు. దేవ్ జీ రాక సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరై ఆయనను అభినందించారు.





## నేడు జగిత్యాలకు మాజీ మంత్రి కేటీఆర్ రాక

**మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఫోన్ చేసిన మాజీ మంత్రి కేటీఆర్**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికొచ్చి కలవనున్న కేటీఆర్**

**బిఆర్ఎస్ పార్టీలో చేరండి కలిసి పని చేద్దాం అన్న మాజీ మంత్రి కేటీఆర్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కే తారక రామారావు ఫోన్ చేసి గురువారం మీ ఇంటికి వస్తున్నానని తెలిపాడు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ జీవన్ రెడ్డి ఇంటికి గురువారం రానున్నారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోగా టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన సంజయ్ కుమార్ ఎమ్మెల్యే గెలుపొందారు. మూడు నెలల తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కాండవ కప్పుకున్నాడు, అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పనిచే స్తున్నానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొనడం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రతి లేకుండానే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడమేమిటని నేను వద్దన్నా ఎందుకు సంజయ్ కుమార్ ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని తీవ్రంగా



అభ్యంతరం వ్యక్తం చేశాడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట ను పక్కనపెట్టి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాను చెప్పడం తో జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చెందిన వారికి నామినేటెడ్ పదవులు కావాలని కాంగ్రెస్ అధిష్టానానికి నివేదించగా, అదే సమయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గానికి చెందిన వారికి నామినేటెడ్ పదవులు కావాలని కొందరు పేర్లు అధిష్టానానికి పంపించాడు, అధిష్టానం ఇద్దరి మధ్యన నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వకుండా పెండింగ్లో పెట్టింది. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కౌన్సిలర్ టికెట్లు కావాలని అధిష్టానాన్ని కోరగా అధిష్టానం 35 జీవన్ రెడ్డికి 15 ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కౌన్సిలర్ టిక్కెట్లు ఇస్తామని తెలుపగా జీవన్ రెడ్డి వద్దని మొత్తం నాకే కావాలని కోరడంతో అధిష్టానం అంగీకరించలేదు. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. అధిష్టానం చేయకు మార్చు టికెట్లు అప్పగించడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇండిపెండెంట్గా కాంగ్రెస్ కౌన్సిలర్ గా ఓడిపోయిన వారిని కౌన్సిలర్లను పోటీలో పెట్టారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇండిపెండెంట్గా పెట్టిన వారు పదిమంది గెలువగా కాంగ్రెస్ పార్టీ నుండి ఏడు వరకు గెలుపొందారు మొత్తం 17 మంది జీవన్ రెడ్డి సంబంధించిన కౌన్సిలర్లు గెలుపొందారు. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి చైర్మన్ నేను చెప్పిన అతనికి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వాణి శ్రీనివాస్ కు జగిత్యాల మున్సిపల్ చైర్మన్గా అవకాశం కల్పించారు దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి నేను కాంగ్రెస్ పార్టీలో ఉండాల వద్ద నాకే తెలియడం లేదని చైర్మన్ స్థానం నేను చెప్పిన వ్యక్తికి ఇవ్వకపోవడమేమిటని కాంగ్రెస్ అధిష్టానం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు అప్పటినుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కొద్దిగా దూరంగా ఉండడంతో నెల రోజులు కావాల్సిన అధిష్టానం నుండి ఎలాంటి బుజ్జగింపులు సంప్రదింపులు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలుపగా మంత్రులు శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయొద్దని జీవన్ రెడ్డి నీ కోరగా కాంగ్రెస్ పార్టీలో నాకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని తప్పనిసరిగా రాజీనామా చేస్తున్నానని కరకండిగా తెలిపాడు. మార్చి నెలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో ఓ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే. కాగా రాజమండ్రి జీవన్ రెడ్డి నియోజకవర్గంలో కొద్దిరోజులు పర్యటిస్తానని తెలిపాడు. టిఆర్ఎస్ పార్టీ నుండి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఫోన్ చేసి కలిసి పనిచేద్దామని మా పార్టీలోకి రావాలని గురువారం జగిత్యాలకు వస్తున్నాని ఇంటి వద్ద ఉండాలని తెలిపాడు దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటి వద్ద ఉంటానని కేటీఆర్ కు తెలుపగా గురువారం మాజీ మంత్రి కేటీఆర్ జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి పలు విషయాలు చర్చించి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని కోరనున్నారు

## కస్తూర్బా విద్యాలయానికి వైఐఐఓఈ ఎన్ఈఈటి గా గుర్తింపు



**జూలపల్లి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాలకు మరొక కీలక గుర్తింపు లభించిందని ప్రత్యేక అధికారి శ్రీలత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 495 కస్తూరిబా పాఠశాలలో 93 పాఠశాలలను యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ( వైఐఐఓఈ) కేంద్రాలుగా ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు.ఈ జాబితాలో పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తెలుకుంట కస్తూరిబా బాలికల విద్యాలయం ఎక్సలెన్సుగా చోటు దక్కించుకోవడం గర్వకారణం అన్నారు.ఈ ఎంపిక బైపిసి మొదటి సంవత్సరం కొరకు పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థినులు అర్హులు తేదీ: 15/04/26 వరకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులు తేదీ: 3/05/26 రోజున ఆన్లైన్ పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు ఎన్ఈఈటి, ఎంసెట్ వంటి పరీక్షలకు అవసరమైన మార్గదర్శనం.మాక్ టెస్ట్ లు, ఆధునిక డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థినులలో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కెరిర్ గైడెన్స్ కార్యక్రమాలు వర్క్ షాప్ ల ద్వారా వారు తమ భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకునేలా ప్రోత్సహించబడతారన్నారు. దరఖాస్తు తేదీ: 16/03/26 నుండి 15/04/26, పరీక్ష తేదీ: 3/05/26, పరీక్ష ఫీజు: 200/ రూపాయలు

## రైలు నుంచి పడి వ్యక్తి మృతి.

**ఓదెల,ప్రభాతవార్త:**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రము సొన్బద్ర జిల్లా బచన గ్రామ నివాసి అయిన దిలీప్ కుమార్ (20) కూలి పనిచేయడానికి తన తండ్రి రామేశ్వర్ తో కలసి బెంగుళూరు వెళ్ళడానికి కోర్బ రైల్వే స్టేషన్లో వెయింగంగా ట్రైన్ ఎక్కి ప్రయాణం చేయుచుండగా మార్గమధ్య లో తేదీ 06042026 పోత్కపల్లి బిసుగిరి షరీఫ్ రైల్వేస్టేషన్ ల మధ్యలో గొల్లపల్లి రైల్వే గేట్ సమీపంలో పడి చనిపోయినాడు చెట్ల పొదలలో పడినందున కనిపించలేదు బుధవారం దుర్వవాసన రావడం వలన ట్రాక్ పై ఫ్యూటీ చేయు కీ మెన్ చూసి పోత్కపల్లి స్టేషన్ మాస్టర్ కి సమాచారం ఇచ్చినారు మృతుని ఆచూకీ తెలుసుకొని తండ్రి కి సమాచారం ఇచ్చారు శవాన్ని ప్రభుత్వ జనరల్ హిస్పిటల్ రామగుండం కీ తరలించి మార్చురీ లో శవాన్ని భద్ర పరిచనైనది. ఇట్టి కేసు ను ప్రభుత్వ రైల్వే పోలీస్ రామగుండం హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి పరిశోధ చేస్తున్నట్లు తెలిపారు

ఉచిత వైద్య శిబిరం జూలపల్లి,ప్రభాతవార్త: ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా కుమ్మరికుంట గ్రామంలోని గ్రామపంచాయతీలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి బిపి,షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర ప్రభుదాస్,పంచాయతీ కార్యదర్శి సింగిరెడ్డి మోహన్, కొప్పుల శ్రీధర్,ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం ఎంపీ కి వినతి

**జూలపల్లి,ప్రభాతవార్త:**



ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను బుధవారం అబ్బాపూర్ గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ అమరాజి మమత రాజకుమార్ ఎంపీని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామంలోని నల్ల పోచమ్మ ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణంతో పాటు పలు పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.దీని పై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ,నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ నిర్వహణలో పోలీసుల సేవలు అమోఘం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

మార్చి నెలలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివిధ రకాల పెండింగ్ కేసులను పరస్పర అవగాహనతో త్వరితగతిన పరిష్కరించడంలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేసిందని కొనియాడారు. ప్రజలకు న్యాయం త్వరగా అందేలా పోలీసు శాఖ చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు అధికారులు ప్రజలతో సమన్వయం కలిగి, న్యాయ వ్యవస్థతో కలిసి పనిచేయడం వల్లే లోక్ అదాలత్ విజయవంతమైందని తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించిన న్యాయ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయస్థానం, పోలీసు శాఖల మధ్య ఉన్న సమన్వయం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి కె. స్వప్న రాణి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి వి. భవాని, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, మంథని సిఐ రాజు, ఏపీపీ పి. రాకేష్, ఎస్సైలు, పలువురు న్యాయమూర్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో శ్రమ దోపిడీ - కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి:



**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:**

రామగుండం ప్రాంతంలోని ఎఫ్సీఐ రోడ్ కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన రామగుండం ఏరియా క్యాజువల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 9వ మహాసభలో కార్మిక సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ హాజరై మాట్లాడుతూ ఎన్టీపీసీలో కాంట్రాక్ట్ కార్మికులపై శ్రమ దోపిడీ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా రామగుండం ఏరియా క్యాజువల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కడారి సునీల్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఎం. శంకర్, అధ్యక్షుడిగా రెడ్డపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా నాంసాని శంకర్ ఎంపికయ్యారు. అదనంగా 35 మంది సభ్యులను కమిటీలో చేర్చినట్లు తెలిపారు.ఈ మహాసభలో ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్షుడు అబ్దుల్ కరీం, జిల్లా నాయకులు పెరిక రాయమల్లు, సత్యనారాయణ, నారాయణ, అర్జున్, మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముత్తారంలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిట్టీ ఏర్పాటుపై సమీ క్ష

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో నేడు (గురువారం) మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిట్టీ ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైతు వేదికలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పెద్దపల్లి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో బాలల రక్షణ కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించనున్నామని పేర్కొన్నారు. ముత్తారం మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు. బాలల హక్కుల రక్షణ, సంరక్షణే ధ్యేయంగా ఈ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఉద్యోగాల కోసం పోరాటం.. కార్మికుల అండగా నిలిచిన నెలకంటి రాము



**ఎన్టీపీసీ,ప్రభాతవార్త:**

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తూ ఆర్ ఎఫ్ సి ఎల్ అనుబంధ కార్మిక సంఘం అధ్యక్షుడు నెలకంటి రాము మరోసారి తన నాయకత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏడుగురు కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి రానివ్వకుండా నిలిపివేసిన ఘటనపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యుడు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం సమర్పించారు. విధుల నుంచి తప్పించిన కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, వారి కుటుంబాల జీవనోపాధి దెబ్బతినకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నెలకంటి రాము మాట్లాడుతూ, కార్మికులపై అన్యాయం జరిగితే తమ సంఘం ఎప్పటికీ మౌనంగా ఉండదని, వారి హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా (ఉపాధి హామీ) కూలీల మౌలిక వసతులు మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందిస్తున్నారా లేదా అని తెలుసుకొని, ఫీల్డ్ అసిస్టెంట్ తో వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చమని చెప్పి, కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబానికి ఎంపీ గడ్డం పరామ ర్శ

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన పాటకుల మహేష్ తండ్రి మల్లయ్య (సుంకరి) ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం మహేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీ,ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,గొట్టేముక్కల రవీందర్ రెడ్డి,అమరాజీ నాగరాజు,ఎండి గౌస్ పాషా,అమరగాని లింగయ్య,పాటకుల మల్లేశం,చింతమల్ల వీరయ్య,పాటకుల కృష్ణ,గీసా శంకరయ్య,పాలనాటి రవి,చిరురు రామస్వామి,రాయమాల్, పాటకుల రమేష్,చింతమల్ల మహేందర్,పాటకుల నిచ్చల్,పాఠకుల నవీన్,వరుణ్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిలిపివేసి ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలి వినతి



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామంలోని రైల్వే అండర్‌గ్రౌండ్ పనుల బ్రిడ్జిని పెద్దపల్లి ఆర్డీవో బి గంగయ్య అలాగే ఓదెల మండల ఎమ్మార్వో ధీరజ్ కుమార్ రైల్వే అధికారి ఐ.ఓ.డబ్ల్యూ .కమలేశ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ తోపాటు తాజా మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్ ప్రస్తుత అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ సమస్యలు అధికంగా ఉండడంతో రవాణా చేసే వాహనదారులకు గ్రామ ప్రజలకు రైతులకు రాకపోకలలో కలిగే అంతరాయాలను వివరించి, ప్రత్యామ్నాయంగా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు వినతి పత్రాన్ని స్వీకరించిన అధికారులు సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పంచాయతి సెక్రటరీ భాస్కర్ ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్ మాకోటి ఓదెలు, జైపాల్ రెడ్డి, మాటూరి రవి,కాసర్ల ఐలయ్య, అట్టేపల్లి రాజు, తుమ్మల లక్ష్మయ్య, మాకోటి కుమార్ గుండేటి అశోక్ , మధుకర్ తొట్ల ఉదయ్ గుండేటి వెంకయ్య పాల్గొన్నారు

## చిన్నారులకు సామూహిక అన్నప్రాసన



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సందడి నెలకొంది. 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన చిన్నారుల అక్షరాభ్యాసం, అన్నప్రాసన వేడుకలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఏడేల్లి శ్రీదేవి శంకరయ్య హాజరై చిన్నారులకు విద్యారంభం చేయించి, అన్నప్రాసన గావించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం మాతా శిశు సంరక్షణ కోసం అంగన్వాడీల ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తోందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన వారందరూ ఈ కేంద్రాల సేవలను పొందాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన తరం తయారవుతుందని వివరించారు. అంగన్వాడీల్లో అందించే పోషక విలువలున్న ఆహారం చిన్నారుల ఆరోగ్యం పట్ల కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గున్నల రాములు, వార్డు సభ్యులు అంబటి లక్ష్మి నారాయణ, అంగన్వాడీ టీచర్ సుమలత, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గ్రామస్తుల ముంగిటకే వైద్య సేవలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



కాసులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గద్దల రాజశేఖర్ నేతృత్వంలో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌లో వైద్య సిబ్బంది ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరాలు, ఇతర సంబంధిత వ్యాధులకు సంబంధించి వైద్య సలహాలు అందిస్తూ టాబ్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. గ్రామస్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వైద్య కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓదెల అభివృద్ధి చేయండి



ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఈ పర్యటనలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముందుగా ఓదెల మండలంలో కొలనూరులో ఫ్లైఓవర్ మంజూరు కావడానికి కృషి చేసిన ఎంపీకి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ మండలంలో ఓదెల లతోపాటు పోత్కపల్లి ప్రాంతాల్లో కూడా ఫ్లైఓవర్లు మంజూరు చేయాలని, మండల పరిధిలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయాలని, ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను పెంచాలని, అలాగే పలు ముఖ్య రైళ్లను స్థానిక స్టేషన్లలో ఆపేందుకు చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి తగిన గౌరవం, సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేయాలని గుండేటి ఐలయ్య యాదవ్ ఎంపీ ని కోరారు. ప్రజల అవసరాలను గుర్తించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఈ సమస్యలను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె కనకయ్య, కాసారపు ఐలయ్య గౌడ్, అల్లం సతీష్, గాజుల శివశంకర, ఆసరి ఎర్రయ్య, మేర శంకరయ్య, సాతూరి రాజేశం, బండారి చంద్రయ్య, మాటూరి రత్నం, చంద్రయ్య, సదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు ఆర్జీ1 జీఎం కార్యాలయంలో సమీక్ష



గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు ఆర్జీ1 జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో యాజమాన్యం లైజన్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించింది. వేడుకల నిర్వహణకు సంబంధించి ముందస్తు చర్యలు, వేదిక ఏర్పాటు, అతిథుల ఆహ్వానం, పుష్పాంజలి కార్యక్రమం, సభ నిర్వహణ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఆర్జీ1 ఇంచార్జి ఎస్.ఓ టు జీఎం యల్ రమేష్ మాట్లాడుతూ రామగుండం ఏరియాలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎస్సీ లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, ఎస్టీ లైజన్ ఆఫీసర్ కారం పద్మ, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు, , సభ్యులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్, ఫూలే జయంతి వేడుకల ఏర్పాట్ల పై సమీ క్ష

రామగిరి ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి, 14 వ తేదిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రామగుండం3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యం లో నిర్వహించ బోయే వేడుకల ఏర్పాట్లపై బుధవారం జి.యం. కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వో టుజియం బి.వి.సత్య నారాయణ, అధికారులు బి.టి.మురళీ కృష్ణ, ఐలయ్య, సునీల్ ప్రసాద్, మనోజ్, షబ్బీరుద్దీన్, కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, ఎ.బాల అంకూస్, కిషన్ నాయక్, బిక్ష నాయక్, రాజేష్ కుమార్, రమేష్, రాజన్న, బి.సి, ఒబిసి ఉద్యోగుల సంఘం సభ్యులు నాగెల్లి సాంబయ్య, కిషన్, మహేందర్, బెల్లం శ్రీనివాస్, జి.శ్రీనివాస్, వివిధ గనుల సంక్షేమ అధికారులు, లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామికి ఘనంగా అభిషేకం.



. సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామంలోని గొల్లపల్లి గౌడ సొసైటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ నేతృత్వంలో శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఘనంగా అభిషేకం, నైవేద్యం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంప్రదాయం ప్రకారం గౌడులు తాటి ముంజలతో స్వామికి అభిషేకం నిర్వహించి అనంతరం పండుదాటి కల్లు గీయడానికి ముహూర్తం ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు కలగాలని ప్రార్థిస్తూ కంఠమహేశ్వర స్వామిని మనసారా ప్రార్థించారు. అలాగే గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ తల్లులకు ముంజకాయలు సమర్పించి మొక్కులు చెల్లించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ మోలుగురి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ, కంఠమహేశ్వర స్వామి గౌడుల ఆరాధ్య దైవమని, వారి వృత్తిలో నైపుణ్యం పెంపొందించి ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన గౌడ వార్డు సభ్యులు మోలుగురి ప్రశాంత్ కుమార్ గౌడ్, మోలుగురి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్‌లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు నాగపూర్ లింగయ్య గౌడ్, బొమ్మ తిరుపతి గౌడ్, గుర్రం మల్లేశం గౌడ్, వడ్లకొండ కొమురయ్య గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, మోలుగురి శ్రీనివాస్ గౌడ్, మోలుగురి సాయి దీప్ గౌడ్, పొన్నం సంతోష్ కుమార్ గౌడ్, గున్నాల సత్తయ్య గౌడ్, గుర్రం ఆనంద్ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక పదార్థాలు ప్రోటీన్స్ పై అవగాహ న

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రజా పాలనా 99 రోజుల ప్రణాళికలో భాగంగా తేలుకుంట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం రోజున గర్భిణీ స్త్రీలకు,బాలల సంరక్షణ గురించి,పోషక పదార్థాలు ప్రోటీన్స్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సతీష్,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో పాడి పశువులకు ఉచిత టీకాలు...

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మున్సిపల్ పట్టణంలోని 13వ వార్డులో పాడి ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం బుధవారం ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి రఘుపతి రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువుల ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉన్నందున ముందస్తుగా టీకాలు వేయించడం అత్యంత అవసరమని తెలిపారు. పశువుల సంరక్షణపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు, పశుపాలకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి 9 మంది అరెస్ట్

జూలపల్లి,ప్రభాతవార్త:



కొనరావుపేట్ గ్రామ శివారులోని హుస్సేన్ మియా వాగులో కాలీ స్థలంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ సిబ్బందితో కలిసి రైడ్ చేసి పేకాట ఆడుతున్న 9 మందిని పట్టుకొని వారి నుండి 21, 320/ రూపాయల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయనైనదని తెలిపినారు.

# ప్రమాదకరంగా మారిన ఇటుక బట్టి

## దుమ్ము ధూళి తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు నిబంధనలు పాటించ కున్న పట్టించుకోని అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త ;

మంథని పెద్దపల్లి ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఇటుక బట్టి మూలంగా అనేక ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి, బోయిన్ పేట గ్రామాల మధ్యలో ఉన్న ఇటుక బట్టి రోజురోజుకు ప్రమాదకరంగా మారుతుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తు ఎన్నో ప్రమాదాలకు కారణం అయినా ఈ ఇటుక బట్టిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. ఇటుక బట్టి కి ఉన్న స్థలం కాకుండా బొక్కల వాగు కట్ట వరకు ఇటుకల నిర్మాణం కొరకు వాడు కుంటున్నారు. కొంత భాగం బొక్కల వాగు కట్టను తవ్వి ఇటుక బట్టి నిర్వాహకులు ఇటుకలు తయారు చేయటం విశేషం. ఇటుక బట్టి మూలంగా గంగాపురి బోయిన్ పేట గ్రామాల ఇళ్ళలోకి బూడిద రావడంతో పాటు కళ్ళల్లో బూడిద రేణువులు పడి ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారు. మంథని పెద్దపల్లి ప్రధాన రహదారికి ఇటుక బట్టి ఆనుకుని ఉండటంతో ద్విచక్ర వాహనదారులు బూడిద రేణువుల మూలంగా ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అదేవిధంగా ఇటుక బట్టి సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లు ఇక్కడికి వచ్చే పెద్ద పెద్ద లారీల మూలంగా తరచూ తెగి పడడంతో ప్రమాదాలు



జరుగుతున్నాయి గతంలో తెగిపడిన విద్యుత్ వైర్లు తగిలి ఒక వ్యక్తి మరణించిన సంఘటన కూడా తెలిసిందే. ఇటుక బట్టీలు ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలను చిన్నారులతో సైతం చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కార్మిక చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కుతూ ఇటుక బట్టి నిర్వాహకులు తన ఇష్ట రీతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటుక బట్టికి కావాల్సిన బొగ్గు అనుమతి లేకుండా అక్రమంగా తీసుకువచ్చి ఇటుక బట్టీలో వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటుక బట్టి వలన దుమ్ము దూలి లేచి బోయిన్ పేట ప్రజల ఇళ్లల్లోకి వారు వాడుకునే మంచి నీళ్ల ట్యాంకు లోకి, తినే ఆహార పదార్థాల్లోకి వెళ్లి అనారోగ్యానికి కారణం అవుతుంది. గంగాపూరి నుండి బోయిన్ పేటకు రోడ్డు తో పాటు బొక్కల వాగు పైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా ఈ నిర్మాణానికి ఇటుకల బట్టి తో ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉంది. ఇలా ఉండగా ఇటుక బట్టి లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని దీనిపైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఎంతో మంది ప్రజలు , ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.

**ఇటుక బట్టి నిర్వాహకుల పైన చర్యలు తీసుకోవాలి బోయిన్ పేట కౌన్సిలర్ శ్రీలత క్రాంతి**



మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి బోయిన్ పేట శివారులో ఉన్న ఇటుక బట్టి మూలంగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని బోయిన్ పేట కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి ఆరోపించారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా ఇటుక బట్టీలను నిర్వహించటం తోపాటు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి



ఇష్టరీతిలో ఇటుక బట్టి నిర్వహిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇటుక బట్టి మూలంగా దుమ్ము ధూళి తో ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని దీనిపైన చర్యలు తీసుకోవాలని తాము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు. ఇటుక బట్టి కి అక్రమంగా సింగరేణి నుండి బొగ్గు, అటవీ ప్రాంతం నుండి మట్టి తరలిస్తున్నారని దీనిపైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇటుక బట్టి పైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# వ్యాయామంతో పాటు క్రీడలు చాలా అవసరం

## మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త ;

ప్రతి ఒక్కరికి వ్యాయామంతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడలు ఆడుకునే క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మాచిడి రాజు గౌడ్ ,ఎల్లంకి వంశీధర్, పోతరవేన శ్రీలత క్రాంతి లను వారు సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కళాశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం వాకర్స్ తో పాటు మార్నింగ్ క్రికెట్ ఆడుకునే వారితో గ్రౌండ్ సందడిగా మారుతుందన్నారు. క్రికెట్ క్రీడ కూడా శరీరానికి మంచి వ్యాయామం ఇస్తుందని ప్రతిరోజు క్రికెట్ ఆడేవారు సంతోషంగా ఉంటారని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి



గ్రౌండ్ ను శుభ్ర పరచడంతో పాటు క్రికెట్ పిచ్ పైన వాటర్ కొట్టించి శుభ్రపరుస్తామని తెలిపారు. మార్నింగ్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగం వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆకుల అజయ్, సహాయ కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోశాధికారి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కొండపర్తి నరేష్, సతీష్ కుమార్, రాజు తో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేత్రదానం పై అవగాహన సదస్సు

## నేత్రదానం - మరణానంతరం కూడా వెలుగు పంచే మహత్తర సే వ

## లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి

రామగిరి ప్రభాతవా

ర్తామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి వి.టి.సి సెంటర్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానం పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సింగరేణి వి.టి.సి సెంటర్‌లో ఐటీఐ అప్రెంటిస్ ట్రైనింగ్ పొందుతున్న అభ్యర్థులకు నేత్రదానం ప్రాముఖ్యత, దాని ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ వెంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, నేత్రదానం అత్యంత మహత్తరమైన దానం అని, మనం



మరణానంతరం కూడా మరో వ్యక్తికి చూపు ఇవ్వగలిగే గొప్ప సేవ ఇదేనని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని, సమాజంలో అవగాహన పెంచడం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, సలహాదారు నూక రమేష్, అప్రెంటిస్ ట్రైనింగ్ సెంటర్ ఫ్యాకల్టీ సాంబయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి

మంథని రూరల్ ప్రభాతవార్త :



గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్, సీనియర్ నాయకులు కుడుదుల రవి, నరేష్ రావు లు ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలవతో సన్మానించి సత్కరించారు. జిఎం నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పలు విషయాలపైన చర్చించారు. దుబ్బపల్లి, చిల్లపల్లి గ్రామాలలో నిరుపేదలకు ఉపాధి హామీ పథకం లేనందున పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా పేద ప్రజలకు ఉపాధి నిమిత్తం సింగరేణి ప్లాంటేషన్ లో ఉపాధి పని చూపించగలరని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలించేందుకు సహకరించాలని తెలిపారు. గ్రామపంచాయతీ లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగం లేని నిరుద్యోగులకు విటిసి ఇవ్వడం కొరకు కృషి చేయాలని వారు తెలిపారు. గ్రామస్తులకు మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకున్నందుకు సహకరించాలని తెలిపారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత అయిన మహిళలకు నూతనంగా జీవనోపాధి పొందేందుకు సహకరించాలని వారు జీఎం తో కలిసి చర్చించారు.

# డే కేర్ సెంటర్లో వృద్ధులకు వైద్య పరీక్షలు

మంథని ప్రభాతవార్త ;



ప్రణామం డే కే సెంటర్ మంథనిలో బుధవారం 90 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ పెద్దపెల్లి ప్రభుత్వ డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో వృద్ధులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపెల్లి జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ వేణుగోపాల్ నిర్వాహకులు పిటి స్వామి ,స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్ మేడగోని రాజమోళి గౌడ్, సీనియర్ సిటిజెన్ పోరేడి వెంకట్ రెడ్డి పాల్గొని వృద్ధులకు ప్రతిరోజు పండగే అను కాన్సెప్ట్ తో వృద్ధులకు అల్పాహారం తో పాటు అందించారు.

# మంథని మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



మంథని రూరల్ ప్రభాతవార్త :

మండల బాలల పరిరక్షణ కమిటీని బుధవారం మంథని మండలంలో ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో మంథని మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు , బడి మానేసిన పిల్లలు, అనాథ పిల్లలు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు. అదేవిధంగా మంథని మండలంలో బాలలహక్కులను పరిరక్షించడం లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్‌చార్జ్ సబ్బీర్ పాషా , మంథని ప్రాజెక్ట్ సిడిపిఓ పుష్పలత , ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, మండల వైద్యాధికారి డా. మాదవి , మండల విద్యాధికారి లక్ష్మి , లేబర్ అధికారి రాము , మండల గ్రామాల సర్పంచ్‌లు, డిసిపియు యూనిట్‌కు చెందిన శ్యామల, హరీష్ , శ్రావణ్ మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డుల పం ట
# అభినందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు





పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అరుదైన ఘనతను చాటింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక పురస్కారాల్లో ఏకంగా 4 అవార్డులను కైవసం చేసుకుని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడంతో, పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెస్ట్ సూపరింటెండెంట్ కేటగిరీలో డాక్టర్ శ్రీధర్, ఆరోగ్యశ్రీ సేవల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం, టిహబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు నిర్వహించినందుకు గాను వరుసగా మూడు అవార్డులను మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చేతుల మీదుగా అందుకున్నారని, అలాగే రేడియాలజీ విభాగంలో అత్యధిక స్కానింగ్స్ చేసినందుకు డాక్టర్ సంధ్యారాణి గారికి అవార్డు దక్కిందని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో ఆసుపత్రిలో సుమారు 3 లక్షల ఓపీ, 24 వేల మంది ఇన్‌పేషెంట్లకు సేవలు అందించామని, ఇందులో 780 ఆర్థోపెడిక్, 1020 జనరల్ సర్జరీలు, 2520 కంటి శస్త్రచికిత్సలు, 4800 డెంటల్, 2400 ప్రసవాలు మరియు 3,60,000 ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే 25,200 అల్ట్రా సౌండ్ స్కాన్లు, 5400 డయాలిసిస్ సేవలతో పాటు ఆర్థోస్కోపిక్, లాప్రోస్కోపిక్ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయని, నవజాత శిశు కేంద్రం ద్వారా 800 మందికి పైగా చిన్నారులకు చికిత్స అందించిన వైద్యులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య, మాజీ జడ్పీటిసి గోపగాని సారయ్య గౌడ్, గుజ్జుల కుమార్,కొమ్ము సుధాకర్, కౌన్సిలర్లు మంథని నర్సింగ్, ఈర్ల స్వరూప,కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం
## దగ్గుల శ్రీనివాసరెడ్డి

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

రబీ సీజన్‌లో వేలాది ఎకరాల్లో పండించిన వరి అమ్మకానికి సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. వరి కు తల్లాడ మండలం కేంద్ర బిందువు కాగా గతంలో మండలంలో 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా నేటి వరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అన్నారు. రబీలో వేసిన వరి పంటకు సక్రమంగా నీరు రాకపోగా, పంట దిగుబడి కూడా తగ్గిందని, అయినా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు వరి పంట వేయగా పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొనగా విక్రయించడం కోసం నేటి వరకు డిసిఎంఎస్, సివిల్ సప్లై అధికారులు కూడా కొనుగోలు కేంద్రాలపై శ్రద్ధ చూపకపోవడం పట్ల ధ్వజమెత్తారు. వాతావరణంలో మార్పు వచ్చి వర్షం పడుతుందనే భయంతో రైతు కల్లాల వైపు చూస్తుండగా ఖాళీ జాగా కనిపిసేనత ధాన్యం ఆరబోయగా ఏప్రిల్ నెల ఆరంభం నాటికి కూడా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్త శుద్ధి ఉందో అర్ధమవుతోందని, ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతాయని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇదిలా ఉండగా మొక్కజొన్న కూడా మండలంలో వేలాది ఎకరాల్లో సాగు చేశారని వారి పరిస్థితి కూడా దయనీయంగా ఉందని వాపోయారు.

## తల్లాడలో పట్టపగలు చోరీ

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం వెళ్ళే రహదారిలో ఒక ఇంట్లో పట్టపగలే దొంగలు ఐదున్నర తులాల బంగారం, రూ. 30 వేల నగదు, 25 తులాల వెండి పట్టీలను దొంగలు ఇంట్లో తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ సంఘటన సంచలనం కలిగించింది. తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు కిలో మీటర్ దూరంలో షేక్ జమాల్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు బీరువా తాళం పగలగొట్టి నగదు, బంగారం, వెండి పట్టీలు చోరీకి పాల్పడ్డారు. జమాల్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తుండగా తల్లి రోజు వారి కూలీ పనిచేసుకుంటూ కాలం గడుపుతోంది. ఈ విషయం చుట్టు పక్కల వారికి తెలియడంతో ఒక్కసారే ఖంగు తిన్నారు. విషయం తెలిసిన వెంటనే తల్లాడ ఎస్సై బి. వెంకటేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లి కూతుర్ల అదృశ్యం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా



మ్తండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన రాముడి లక్ష్మి వెంకట్ రెడ్డి ఆమె కూతురు రామిడి శ్వేత ఇద్దరూ మంగళవారం తెల్లవారుజామున రెండు గంటలకు ఇంటి నుండి వెళ్లారు బుధవారం సాయంత్రం వరకు కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో రామిడి వెంకట్ రెడ్డి తన భార్య కూతురు అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు అలాగే ఎవరికైనా వారి ఆచూకీ తెలిస్తే ఈ చరవాణి నంబర్లకు 87 126 565 12 87 12 6565 10 తెలియజేయాలని ఆయన తెలిపారు

# రేషన్ బియ్యంలో భారీ దందా..

### తూకంలో తరుగు బట్టబయలు
### మూడు నెలల బియ్యంలో 4 కిలోల గల్లంతు..
### డీలర్‌ను నిలదీసిన లబ్ధిదారులుపర్యవేక్షణ లేని పాలనపై ఆగ్రహం..

గోదావరిఖని ,ప్రభాత వార్త:

రామగుండం నగర పాలక సంస్థ 41వ డివిజన్ జవహర్‌నగర్‌లో రేషన్ బియ్యం పంపిణీ పేరుతో జరుగుతున్న దందా బహిర్గతమైంది. ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల బియ్యం ఇస్తోందనే సౌకర్యాన్ని ఆసరాగా చేసుకుని డీలర్లు బహిరంగంగా తూకంలో తరుగు తీస్తున్నారని లబ్ధిదారులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. స్థానిక లబ్ధిదారుడు రణధీరకు మూడు నెలలకు 72 కిలోల బియ్యం ఇచ్చినట్లు చూపించి, వాస్తవంగా 68 కిలోలే ఇచ్చిన ఘటన కలకలం



రేపింది.అనుమానం వచ్చిన బాధితుడు పక్కనే ఉన్న దుకాణంలో తూకం వేయించగా మోసం బయటపడింది. వెంటనే రేషన్ దుకాణానికి వెళ్లి డీలర్‌ను ప్రశ్నించగా, "కంప్యూటర్ కాంటా అలా చూపిస్తుంది" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఆగ్రహాన్ని మరింత రగిలించింది. దీంతో అక్కడే ఉన్న ఇతర లబ్ధిదారులు ఒక్కసారిగా ఆగ్రహంతో రగిలిపోయారు. "ఒక్కో కార్డుకు 4 కిలోలు తగ్గిస్తే, వేలాది కార్డులపై ఎంత బియ్యం దోచుకుంటున్నారు?" అంటూ డీలర్‌ను నిలదీశారు. కొద్ది సేపు దుకాణం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తూకం యంత్రం తప్పు చేస్తుందంటూ డీలర్ తప్పించుకునే ప్రయత్నం చేసినా, లబ్ధిదారులు ఆ వాదనను కొట్టిపారేశారు. అంతేకాక, కొందరు డీలర్లు బియ్యాన్ని ఇవ్వకుండా కిలోకు రూ.12 చొప్పున నగదు ఇచ్చి బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశ్రామిక ప్రాంతాల్లో ఇది సాధారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. రెవెన్యూ, పౌర సరఫరాల శాఖలు పూర్తిగా కళ్ళుమూసుకున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి."ఇదేనా ప్రభుత్వ పాల?పేదల బియ్యానికీ దోపిడీ జరుగుతుంటే అధికారులు ఎక్క?" అంటూ లబ్ధిదారులు తీవ్రంగా మండిపడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు రంగంలోకి దిగి కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన వైద్య బృందానికి అభినందనలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిపెద్దపల్లి, ప్రభాతవార్త :ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ



డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి నాలుగో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్ కొండ శ్రీధర్ ను వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.